జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ - వెలుగు, ప్రాజెక్టు డైరెక్టర్ గా టి.నారాయణ బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియాను మర్యాదపూర్వకంగా కలిశారు.



పెన్ పవర్
ప్రకాశం





# డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం

- నవోదయం 2 కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

తరువాయి 6లో..

## పకడ్బందీగా వారాబంది
# అమలు చేయాలి

- జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 19**

వారాబంది విధానాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా చెప్పారు. ఇరిగేషన్ అధికారులతో బుధవారం తన క్యాంపు కార్యాలయంలో ఆమె ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. మన జిల్లా సరిహద్దు 85/3 మైలు వద్ద నుంచి వస్తున్న నాగార్జునసాగర్ నీటిని నిరంతరం గమనిస్తూ ఉండాలని కలెక్టర్ చెప్పారు. వస్తున్న నీటిని పరిగణనలోకి తీసుకొని జిల్లాలో నీటి అవసరం ఉన్న ప్రాంతాలకు మళ్లించాలని దిశానిర్దేశం చేశారు. రైతులు కూడా సాగు అవసరాలకే వినియోగించుకోవాలని, నీటిని వృధా చేయకుండా అధికార యంత్రాంగానికి సహకరించేలా అవగాహన కల్పించాలని కలెక్టర్ చెప్పారు. గత డి.ఆర్.సీ సమావేశంలో ప్రజా ప్రతినిధులు ప్రస్తావించిన సమస్యల పరిష్కారానికి తీసుకున్న చర్యలపైనా ఈ సందర్భంగా కలెక్టర్ ఆరా తీశారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్.ఈ.వరలక్ష్మి, ప్రాజెక్ట్స్ ఎస్.ఈ. నాగ మురళి, ఇరిగేషన్ ఈ.ఈ.లు, డి.ఈ.ఈ.లు పాల్గొన్నారు.



# ఎస్టి కుటుంబాలకు న్యాయం చేయండి

## సబ్ కలెక్టర్‌ను కోరిన సర్పంచ్ కుమ్మర బ్రహ్మయ్య

**కందుకూరు పెన్ పవర్, ఫిబ్రవరి 19**

కుంట పోరంబోకు భూమిలో నివసిస్తున్న నిరుపేద ఎస్టీ కుటుంబాలకు తగిన ప్రదేశంలో స్థలం కేటాయించి నివేశన పట్టాలు, పక్కా గృహాలు మంజూరు చేయమని సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ ను కొండి కందుకూరు సర్పంచ్ కుమ్మర బ్రహ్మయ్య కోరారు. బుధవారం కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజకు ఎస్టి కుటుంబాలకు న్యాయం చేయాలని సర్పంచ్ కుమ్మర బ్రహ్మయ్య వినతిపత్రం అందజేశారు. మండలంలోని కొండి కందుకూరు పంచాయితీకి చెందిన సర్వే నెంబర్ 146/2 లోని 4.17 ఎకరాల భూమి కుంట పోరంబోకు భూమి ఉంది అని సర్పంచ్ కుమ్మర బ్రహ్మయ్య తెలిపారు. ఏడాదిన్నర క్రితం జరిగిన రీసర్వేలో కూడా సదరు భూమి కుంట పోరంబోకుగా నిర్ధారించబడింది. అయితే ఆ కుంట పోరంబోకు భూమిలో దాదాపు 30 గిరిజన యానాది కుటుంబాలు గుడిసెలు వేసుకొని గడిచిన 7 ఏళ్ళుగా నివసిస్తున్నాయి అని తెలిపారు. గతంలో వేరే గ్రామంలో ఉండి ఏడేళ్ళ క్రితం కూలీపనుల కోసం కొండి కందుకూరు గ్రామానికి వచ్చి ఇక్కడే స్థిరపడిపోయారు అని తెలిపారు. నివసించేందు కోసం అప్పుడు ఆ కుటుంబాల వారు తాత్కాలికంగా కుంట పోరంబోకు భూమిలో గుడిసెలు వేసుకోవడం జరిగింది అని అన్నారు. అప్పటి నుండి ఇప్పటి దాకా ఆ గుడిసెలలోనే నివసిస్తున్నారు. కుంట పోరంబోకు భూమి కావడం వలన ఆ భూమిలో వారికి నివేశన పట్టాలు మంజూరు చేయడానికి చట్ట నిబంధనలు అంగీకరించవు అని అన్నారు. కానీ చట్టం గురించి సరైన అవగాహన లేని కారణంగా, వారు నివసిస్తున్న కుంట పోరంబోకు భూమిలోనే నివేశన పట్టాలు ఏనాటికైనా మంజూరు అవుతాయన్న భ్రమలో ఆ నిరుపేద గిరిజన యానాది కుటుంబాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆ గిరిజన కుటుంబాలు నివసిస్తున్న ప్రాంతంలో ఉపాధి హామీ పథకం క్రింద సిమెంట్ రోడ్ల నిర్మాణానికి కొందరు రాజకీయ నాయకులు ప్రతిపాదనలు చేశారు అని అన్నారు. చట్టరీత్యా కుంట పోరంబోకు భూమిలో నివాసాలు ఉండడానికి వీలు లేదు అని అన్నారు. అక్కడ సిమెంట్ రోడ్ల నిర్మాణం ప్రతిపాదన ఆమోదయోగ్యం కాని విషయం తమరికి తెలిసిందే. కుంట పోరంబోకు భూమిలో అక్రమ నివాసాల కోసం ఉపాధి హామీ పథకం క్రింద సిమెంట్ రోడ్ల నిర్మాణం ప్రతిపాదనను పంచాయితీ తీర్మానం ద్వారా తిరస్కరించడం జరిగింది అని తెలిపారు. కావున నిరుపేద గిరిజన యానాది కుటుంబాలకు మేలు చేకూర్చేలా వారికి కుంట పోరంబోకు తదితర నిషేధిత భూములలో కాకుండా ఇప్పటికైనా తగిన ప్రదేశంలో నివసించడానికి భూమి కేటాయించి, నివేశన పట్టాలను మంజూరు చేయించి, పక్క గృహాలను నిర్మించాలని సబ్ కలెక్టర్ ను కోరారు. సాధ్యమైనంత త్వరగా ఆ నిరుపేద గిరిజన యానాది కుటుంబాలకు న్యాయం చేసి కుంట పోరంబోకు భూమిని కాపాడవలసిందిగా సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజను సర్పంచ్ కుమ్మర బ్రహ్మయ్య కోరారు.





# సస్పెండ్ సరే... ఆన్ లైన్ల సంగతేమిటి

ఒక్కటే కాదు వెయ్యికి పైగ భూముల ఆన్ లైన్లు

కార్యలయంలో జరిగిన ఆన్ లైన్ల పై విచారణ జరపాలంటున్నా ప్రజలు

ఆ తహశీల్దార్ హయాంలోని ఆన్ లైన్లు రెడ్ మార్కులో పెట్టాలని ప్రజాసంఘాల డిమాండ్

క్రిందిస్దాయి ఉధ్యోగులకు లంచాలు ఇచ్చిన వారి వాగ్వీవాధాలు

**ఆర్ సి ఇన్ చార్జీ యర్రగొండపాలెం పెన్ పవర్ ఫిబ్రవరి 19**

రోడ్డు భవనాలశాఖకు చెందిన స్దలానికి దృవికరణ పత్రం ఇచ్చి అంతా ఓకే రైట్ రైట్ అంటు పైసలు పుచ్చుకుని పచ్చా జెండా ఊపిన ఓ తహశీల్దారు, వి ఆర్ ఓ,సర్వేయర్లు సస్పెండ్ అయిన విషయం విదితమే అయిన.అసలు ఆ తహశీల్దారు హయాంలో చేసిన ఆన్ లైన్ల సంగతేమిటి అంటు మండల ప్రజలుచర్చించుకుంటున్నారు. ఒక 58/1 సర్వేనెంబర్ పైనే చర్యలు తీసుకుంటే అడ్డదిడ్డంగా కోట్ల రుపాయల విలువైన స్దలాలు,పోలాలను యదేచ్చగా ఆన్ లైన్ చేసారనేది బలమైన విమర్శ.యర్రగొండపాలెం తహశీల్దారు ఎ,బాలకిశోర్ తహశీల్దారుగా బాధ్యతలు తీసుకున్న ఆరునెలల కాలంలోనే ఆన్ లైన్ల విషయంలో యర్రగోండపాలెం రెవిన్యూ చరిత్రలో రికార్డ్ ఆఫ్ ది మండల్ గా పేరుగడించడం విశేషం. తహశీల్దారు కార్యలయంలో అదికారులతో పరిచయాలు పెంచుకుని,వారితో చనువుగా మసలుకున్న ఓ అపరిచితుడు ఏకంగా 60 ఎకరాలకు పైగ తన పేరిట,తన బంధువుల పేర్లతో వివిధ గ్రామాలలో భూములు ఆన్ లైన్ చేయించుకున్నట్లు తెలుస్తుంది,ఆవిషయం బయటికి రావడం,అసలు భూ లబ్ధిదారులు వాదనకు దిగడంతొ కోన్ని భూములను ఆన్ లైన్ల నుండి తొలగించడం వాస్తవమే.

**కొలతలు వేసింది ఎవరు..సంతకాలు చేసిందెవరు..**

తహశీల్దారుతో ఎల్లవేళల నేను టచ్ లో ఉంటున్నా అంటు క్రింది స్దాయి అధికారులను నమ్మబలికిన ఓ వ్యక్తికి,క్రింది స్దాయి అధికారులు కొలతల వేయకుండానే రిపోర్టులు ఇస్తే,మరికొంతమంది అదికారులు సంతకాలు పెట్టి వారి పనులు కావించారు.అయితే ఒక 58/1 సర్వే నెంబర్ పైనే కలెక్టర్ చర్యలు తీసుకోవడంతొ మిగతా అవినీతిపరులు సేఫ్ జోన్ లో ఉన్నట్లు సంభరపడటం విశేషం,అసలు మండలంలోని 17 మంది సర్వేయర్లు,15 మంది వి ఆర్ ఓలు ఏ ఏ గ్రామాలలొఎన్ని ఫైళ్ళను తహశీల్దారు బల్లమీదా పెట్టి ఆన్ లైన్లు చేయించారనే చర్చ.ఓ విఆర్ ఓ ఆన్ లైన్ల వ్యవహారంలో ఏకంగా కాలువను ఆన్ లైన్ కు పెట్టగా అతని షోకాసు నోటిసు ఇవ్వడం తెలిసిందే.

**ప్రత్యేక అధికారితొ విచారణ జరపాలి**

యర్రగొండపాలెం తహశీల్దారు కాలంలో జరిగిన ఆన్ లైన్ల విషయంలో ప్రత్యేక అధికారితో విచారణ చేపడితే అసలు బాగోతం బయటకు వస్తుందని ప్రజా సంఘాలు విమర్శిస్తున్నారు.ఇతరులు అని రికార్డులలో కనపడిన భూములను మార్చివేసారని,సాగులో ఉండి ఆన్ లైన్లు చేయించుకోని వారి భూములను స్వాహా చేసారనేది అసలు ప్రశ్న.అసంబద్ధ ఆన్ లైన్ల ఆట కట్టించాలంటే రెడ్ మార్క్ లో పెట్టి నిజనిజాలను వెలికితీయాలని కోరుతున్నారు.


**వాగ్వివాదాలు...ఆరోపణలు...:** తహశీల్దారు కార్యలయం వద్ద వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులు కొందరు అధికారులతో నిత్యం వాగ్వివాధాలు చేస్తు డబ్బులు తీసుకుని పనులు ఎందుకు చేయరంటు వాగ్వివాధానికి దిగడం పరిపాటిగా మారింది.మీ పనులు చేయిస్తామని పైసావసూల్ చేసిన కొందరు అధికారులు కార్యలయానికి రాకుండా ముఖం చాటేస్తున్నారు. గత తహశీల్దారు హయాంలో ఇదే పద్ధతిగా అడ్డగోలు ఆన్ లైన్లు చేయడం ఆ కోవలో వివాధాలు జరిగి హత్యకు దారితీయడం తెలిసిందే.జిల్లా కలెక్టర్ యర్రగొండపాలెంలో జరిగిన ఆన్ లైన్ల గుట్టుపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## జాతీయ భాష హిందీ నేర్చుకోవడం ఎంతో అవసరం

**భాష వారోత్సవాల సందర్భంగా బుధవారం హిందీ భాష పర్వదిన వేడుకలు .**

**హిందీ స్కూల్ అసిస్టెంట్ గురువయ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు వక్తృత్వ వ్యాసరచన పోటీలు నిర్వహణ.**





**కొమరోలు పెన్ పవర్ ఫిబ్రవరి 19**

అల్లినగరంలోని మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా హై స్కూల్లో నిర్వహిస్తున్న భాషా వారోత్సవాల్లో భాగంగా బుధవారం జాతీయ భాష హిందీ పర్వదిన వేడుకలు నిర్వహించారు. ఆ సందర్భంగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఆ పాఠశాల హిందీ స్కూల్ అసిస్టెంట్ గురువయ్య విద్యార్థులకు హిందీ భాష పై వ్యాస రచన, వకృత పోటీలు నిర్వహించారు .ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందీ జాతీయ భాష అని, భారతదేశంలో మాతృభాష, జాతీయ భాష ,అంతర్జాతీయ భాష త్రిభాషా సూత్రము అమలులో ఉన్నదని అన్నారు. భారత రాజ్యాంగము గుర్తించిన భాషలలో హిందీ ఒకటని ,అంతేకాక హిందీ రాజభాషగా, జాతీయ భాషగా గుర్తింపు పొందిందని అన్నారు. భాషల కంటే హిందీ భాష నేర్చుకోవటం రాయటం మాట్లాడటం చాలా సులభం అని అన్నారు. మనదేశంలోని ఏ రాష్ట్రానికి వెళ్లిన ఆ రాష్ట్రంలోనీ పాఠశాలల్లో వారి మాతృభాష తో పాటు జాతీయ భాష హిందీ కూడా అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. కావున విద్యార్థులు జాతీయ భాష హిందీ పై మక్కువ పెంచుకొని ఇష్టంగా నేర్చుకోవాలని కోరారు. ఆ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు ఎన్ వి నారాయణ, కోటేశ్వరరావు, సుజాత ,చంద్రమోహన్, శివరాం, గురువయ్య, బోధ నేతల సిబ్బంది పకీరయ్య, అశ్వినీ దేవి, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ జయంతోత్సవం సందర్భంగా బైక్ ర్యాలీ

**కొమరోలు లోని శివాజీ నగర్ లో**

**ఛత్రపతి శివాజీ జయంతోత్సవ వేడుకలు**

**అధిక సంఖ్యలో పాల్గొన్న ఆర్య మరాఠీ నేతలు కార్యకర్తలు**



**కొమరోలు పెన్ పవర్ ఫిబ్రవరి 19**

కొమరోలు లోని శివాజీ నగర్ లో చత్రపతి శివాజీ 395వ జయంతోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు .చత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని శివాజీ నగర్ లో ఆర్య మరాఠీ సంఘం అధ్యక్షులు అంబవరపు సుబ్రహ్మణ్యం, సంఘ నేతలు రమేష్ బ్రదర్స్ ఎఫ్ బి ఓ లక్ష్మీనారాయణ తదితర నేతల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం శివాజీ నగర్ నుండి కొమరోలు లోని ప్రధాన వీధిలలో నినాదాలతో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆ కార్యక్రమంలో అంబవరపు సుబ్రహ్మణ్యం, పలువురు సంఘ నేతలు కార్యకర్తలు అధిక సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించిన సీఐ సురేష్

**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 19**

గిద్దలూరు లోని వైఎస్ఆర్ సెంటర్లో గిద్దలూరు అర్బన్ సీఐ సురేష్ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించి సరైన పత్రాలు ఉన్నాయ లేదా అని చెక్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడుపుట నేరమని, దీంతోపాటు ప్రమాదాలు జరిగితే తమ కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందన్నారు. వాహనదారుడు మద్యం సేవించిన సమయంలో వాహనాలు నడపకుండా ఉండాలని, వాహనదారులు తప్పనిసరిగా తగు జాగ్రత్తలతో వాహనాలు నడపాలని సీఐ సూచించారు.



### గంధర్వ గిరిజన ప్రాథమిక పాఠశాలను, మెయిన్ స్కూల్లో కలిపి

# పిల్లలను చదువులకు దూరం చేయొద్దు

**ఎంఈఓ కార్యాలయం వద్ద పిల్లల తల్లిదండ్రులు ధర్నా.**

**ఎంఇఓ కు వినతిపత్రం అందజేత.**





**గుడ్లూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 19**

మండల కేంద్రమైన గుడ్లూరులోని గంధర్వ గిరిజన కాలనీ ప్రాథమిక పాఠశాలను, మెయిన్ పాటశాలలో కలిపి, పిల్లలను చదువులకు దూరం చేయవద్దని, పిల్లల తల్లిదండ్రులు బుధవారం గుడ్లూరు ఎంఈఓ కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత ప్రభుత్వం 117వ జీవోను తీసుకువచ్చి వేలాది పాఠశాలలను మూసివేసి, పిల్లలకు చదువులను దూరం చేసిందని, మరలా అదే తప్పు ప్రత్యామ్నాయం పేరు తోటి ప్రస్తుత ప్రభుత్వం కూడా అదేదారుల నడుస్తుందని ఆయన ఎద్దేవా చేశారు. ఎస్సీ, ఎస్టీ నివాస ప్రాంతాలలో ఉన్న స్కూళ్లను మెయిన్ స్కూల్ లో కలపడం వలన, సుమారు రెండు కిలోమీటర్లు దూరం పిల్లలు వెళ్లడం కష్టంగా ఉండి చదువులకు స్వస్తి పలుకుతారని, ప్రభుత్వం వెంటనే స్పందించి , ఎస్సీ ఎస్టీ ప్రాంతాల్లో ఉండే స్కూళ్లను కలపవద్దని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశాడు. గుడ్లూరు మండలంలో ఉన్న గంధర్వ గిరిజన ప్రాథమిక పాఠశాల, పోట్లూరు, తెట్టు, ఎస్సీ కాలనీలు పూరేటిపల్లి, చెమిడిదపాడు గ్రామాలలో ఉన్న పాఠశాలను యథాతరంగా కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ ఎం.గోవర్ధన్ కు వినతి పత్రం అందజేశారు. గుడ్లూరు గంధర్వ కాలనీ స్కూలు, పొట్లూరు, తెట్టు స్కూళ్లను, తల్లిదండ్రులు అనుమతి లేదని, ఒకటిన్నర కిలోమీటర్ దూరంలో స్కూళ్లకు వెళ్లడం కష్టంగా ఉంటుందని, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని ఆయన తల్లిదండ్రులకు వివరించారు. గిరిజన స్కూళ్లను వేరే మెయిన్ స్కూల్లో కలపటం విరమించుకోవాలని, లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని, ప్రభుత్వానికి సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కొట్టే వెంకయ్య, గుత్తి మల్లికార్జున, పాలకుర్తి నాగేశ్వరరావు, దామా క్రిష్ణయ్య, మాల మహానాడు నాయకులు, సవలం చెన్నయ్య, గంగోలు మాల్యాద్రి, గిరిజన కాలనీవాసులు, కొమరగిరి అంజయ్య, పోట్లూరి లావణ్య, కోటమ్మ, పోట్లూరి అనూష, మాణికుల కవిత, చలంచర్ల సుబ్బరత్త మ్మ, కొమరగిరి వెంగయ్య, నరసింహం, సునంద తదితరులు పాల్గొన్నారు.

## పొదిలిలో ఘనంగా చత్రపతి జయంతి వేడుకలు





**పొదిలి, పెన్ పవర్ ఫిబ్రవరి 19**

పొదిలిలో బుధవారం నాడు చత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి పట్టణంలోని బెల్లంకొండ నగర్ లో గల భారతీయ జనతా పార్టీ మండల కార్యాలయంలో శివాజీ వేడుకలను అచ్చంతా అట్టహాసంగా నిర్వహించారు ఈ సందర్భంగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జిల్లా బిజెపి అధికార ప్రతినిధి, బెల్లంకొండ విద్యాసంస్థల అధినేత బెల్లంకొండ విజయలక్ష్మి మాట్లాడుతూ చత్రపతి శివాజీ చేసిన త్యాగాలు, జరిపిన పోరాటాల గురించి వివరించారు తాను నమ్మిన ధర్మాన్ని పాటిస్తూనే, ఇతర మతాల పట్ల లౌకిక తత్వాన్ని చాటిన మహా పురుషుడు చత్రపతి శివాజీగా ఆమె అభివర్ణించారు శివాజీ ధైర్య సాహసాలు గుర్తించిన నిజాం సుల్తానులు ఎర్ర తివాచీ పరచి స్వాగతం పలకడంతో పాటు శివాజీని మహారాజుగా గుర్తించారని, ఆయన పోరాటపటిమను ధర్మ పరిరక్షణను కొనియాడారని విజయలక్ష్మి గుర్తు చేశారు ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలంలో శివాజీ చే నిర్మించిన శివాజీ గోపురం ఇప్పటికే చారిత్రక ఆనవాళ్లుగా మిగిలి ఉందని చెప్పారు అటువంటి మరాఠా యోధుడు, త్యాగ మూర్తి శివాజీ మహారాజ్ లాంటి మహనీయులను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని విజయలక్ష్మి సూచించారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు దోర్నాల రమణారెడ్డి, పట్టణ బిజెపి అధ్యక్షులు యుద్ధం మహేష్, కే నాగరాజారావు, ఎస్ శ్రీనివాసరెడ్డి, సిహెచ్ శ్రీనివాసులు, కే నవీన్, బ్రహ్మయ్య తో పాటు పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు





**గుడ్లూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 19:**

హిందూ ధర్మ రక్షకుడు మరాఠీ యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా నేత్రపురి శ్రీరామ సేవక్ సంఘం మరియు బిజెపి పార్టీ ఆధ్వర్యంలో గుడ్లూరు బస్టాండ్ సెంటర్లో చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి మహనీయునికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నేత్రపురి శ్రీరామసేవక్ సభ్యులు మాట్లాడుతూ వినాశకర శక్తుల కబంధహస్తాల నుండి భారతీయ ధర్మాన్ని, సంస్కృతిని రక్షించి హిందువుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన ధీరుడు, తల్లి మాట కోసం తన తుది శ్వాస వరకు స్వరాజ్యకాంక్షను రగిలించిన మహా యోధుడు, కుల మత జాతి భేదాలకు అతీతంగా సౌభ్రతత్వాన్ని పాటించి భారతీయుల శీల సౌర్య పరాక్రమాలను ప్రపంచానికి చాటి చెప్పిన వీరాధివీరుడు శివాజీ మహారాజ్ అని నేత్రపురి శ్రీరామ సేవక్ సంఘ సభ్యులు కొనియాడారు. ప్రస్తుతం హిందువుల పైన , హిందూ దేవాలయాల పైన అన్యమతస్తుల దాడులను ఖండించటానికి ప్రతి హిందువు ఒక చత్రపతి శివాజీ లాగా మారాలని వారు తెలియజేశారు. అనంతరం గ్రామస్తులకు మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో గుడ్లూరు మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు ఇన్నమూరి ప్రమీల సుధాకర్, జలగం అశోక్, హరి, నేత్రపురి శ్రీరామ సేవకు సంఘ సభ్యులు ఎయిర్టెల్ చిన్న, నరాల శివ కుమార్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అమరా మాల్యాద్రి మరియు హిందూ బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## నాయుడుపాలెం, చినలాటరపిలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

**గుడ్లూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 19:**

నాయుడుపాలెం, చినలాటరపి రైతు సేవా కేంద్రాలలో మండల వ్యవసాయ అధికారి బి.రవికుమార్ అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. వ్యవసాయ శాఖ మరియు అనుబంధ రంగాలు పొలం పిలుస్తోంది వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు వ్యవసాయ విస్తరణ కార్యక్రమంగా దీనిని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమములో రైతులను ఉద్దేశించి ఎం.ఏ.ఓ రవి కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతానికి స్వంత భూమి ఉన్న ప్రతి రైతు తమ రైతు సేవా కేంద్రం నందలి వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకులను సంప్రదించి తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకొని 11 అంకెల గుర్తింపు నెంబర్ పొందాలని తెలిపారు. ప్రస్తుతానికి ఈనెల చివరివరకు అవకాశాన్ని కల్పించడం జరిగినది ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమములో ఆయా గ్రామాల నాయకులు, గ్రామ వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకులు పీ.గీత, జీ.జగదీష్ , ఏ.ఎం.సీ వెంకటేశ్వర రెడ్డి మరియు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## వ్యవసాయంలో యాజమాన్య పద్ధతుల అందిస్తున్నాం

**పంటల పరిశీలన వ్యవసాయ శాఖ అధికారులు**



**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 19**

గిద్దలూరు మండలం లోని కొత్తకోట రైతు సేవాకేంద్రం లో శనగ పంట లో ఇండ్ గాప్ పొలంబడి కార్యక్రమం లో సాగుచేస్తున్న పంటలను ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆర్గానిక్ ప్రొడక్ట్స్ సర్టిఫికేషన్ అధికారి డా. ప్రతాప్ రెడ్డి రైతులతో కలిసి పరిశీలించారు .రైతులు క్షేత్ర స్థాయిలో అవలంబించిన యాజమాన్య పద్ధతులను అడిగి, పండించిన పంట విత్తనాల నమూనాలను సేకరించి, ఆ నమూనాలను ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆర్గానిక్ ప్రొడక్ట్స్ సర్టిఫికేషన్ అథారిటీ బెంగుళూరు లోని రేసిడ్యూస్ టెస్టింగ్ ల్యాబ్ కు విత్తనాల నమూనాలను పంపించి పరీక్షలు నిర్వహించి అందులోని రసాయన అవశేషాలను గుర్తిస్తామన్నారు. అందులో ఎలాంటి రసాయన ఎరువులు, పురుగుమందుల అవశేషాలు లేవని నిర్ధారణ అయిన తర్వాత మాత్రమే రైతులకు వారు పండించిన పంటకు ధ్రువీకరణ పంటలుగా నిర్ధారించి స్కోప్ సర్టిఫికెట్ గుర్తింపుని ఇస్తామని, తద్వారా అధిక పంటలు దిగుబడి, మంచి ధరలకు అమ్ముకోవచ్చని రైతులకు తెలియజేశారు.మండల వ్యవసాయాధికారి వై విజయ భాస్కర్ రెడ్డి. మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా రైతులకు మేలైన వ్యవసాయ యాజమాన్య పద్ధతులు మీద ఎప్పటికప్పుడు సూచనలు అందించామని తద్వారా నాణ్యమైన విత్తనాలు, అధిక దిగుబడులు పొందారని తెలిపారు. ఈ కార్యక్రమం లో సాంకేతిక వ్యవసాయాధికారి మహబూబ్ భాషా, ఇంటర్నల్ ఆడిటర్ సాయి లక్ష్మి,గ్రామ వ్యవసాయ సహాయకులు మస్తాన్ వలి , రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వైఎస్ఆర్ సిపి కార్యదర్శిగా రమణారెడ్డి



**పొదిలి, పెన్ పవర్ ఫిబ్రవరి 19**

రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా కె.వి. రమణారెడ్డి నియమితుల య్యారు ఈ మేరకు వైయస్సార్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి నియామక ఉత్తర్వులు జారీ చేశారు రాష్ట్ర వైయస్సార్ పార్టీ కార్యదర్శిగా నియమితులైన కె.వి రమణారెడ్డి పొదిలి మండలానికి చెందినవారు అలాగే పొదిలి ప్రాంతంలో వివిధ విద్యాసంస్థల్ని నిర్వహిస్తూ విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారు అలాగే ఆయన తమ సంస్థల్లో పేద వర్గాలకు విద్యను అభ్యసించే విషయంలో వెసులుబాటు కల్పిస్తూ, ఆయనతోపాటు మరోక నాయకులు వెంకటేశ్వరరావు కూడా పొదిలి ప్రాంతంలో మంచి పేరు ప్రతిష్టలు పొందారు రమణారెడ్డి వైయస్సార్ పార్టీ ఆవిర్భావం నుండి క్రియాశీలక కార్యకర్తగా, సమర్థుడైన నాయకుడిగా పార్టీ అభివృద్ధికి గట్టి కృషి చేస్తున్నారు ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర కార్యదర్శిగా తనను నియమించినందుకు పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డికి తన కృతజ్ఞతలు తెలిపారు రాష్ట్రంలో వైయస్సార్ పార్టీ మరింత అభివృద్ధి చెందేలా తాను గట్టి కృషి చేస్తానని తెలిపారు.



# వ్యవసాయ రంగంపై కేంద్రం చిన్న చూపు

## - పేదలను మరింత పేదలుగా మార్చే బడ్జెట్ - వామపక్ష పార్టీలు ధ్వజం





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 19**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో బడ్జెట్ లో రైతాంగ సమస్యలను విస్మరించారని, ఇది దివాళా కోరు బడ్జెట్ అని, బడ్జెట్లో మార్పులు చేయకపోతే దేశంలోని అన్ని వర్గాల ప్రజల జీవన ప్రమాణాలు మరింత దిగజారి పోతాయని వామపక్ష పార్టీల నాయకులు పేర్కొన్నారు. ఒంగోలులోని కలెక్టర్ కార్యాలయం ఎదుట వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కు వ్యతిరేకంగా బుధవారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమానికి సిపిఐ ఒంగోలు నగర సహాయ కార్యదర్శి, సిపిఎం ఒంగోలు నగర కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసరావు, చీకటి శ్రీనివాసరావులు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ బిజెపి పాలనలో దేశంలో ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోయిందన్నారు. అందుకు అనుగుణంగా ప్రజల కొనుగోలు శక్తిని పెంచే దిశగా బడ్జెట్లో కేటాయింపులు ఉండకపోగా, వాటిని మరింత దరిద్రంలోకి నెట్టే దిశగా కేటాయింపులు ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం సంపన్నులకు రాయితీలు ఇవ్వటమే లక్ష్యంగా పాలన సాగిస్తుంది అన్నారు. బడ్జెట్లో నిరుద్యోగ సమస్యను పూర్తిగా విస్మరించారు అన్నారు. నాలుగు లేబర్ కోడ్ లను రంగం సిద్ధం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశం అభివృద్ధి వైపు పరుగులు తీసేలా బడ్జెట్లో మార్పులు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా నాయకులు జీవి కొండారెడ్డి మాట్లాడుతూ వామపక్ష పార్టీలు పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ నిర్వీర్యం చేసే దిశగా బడ్జెట్ లో కేటాయింపులు ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకానికి విధులు కేటాయింపు పెంచి, పని దినాలు పెంచి, రోజువారి కూలీ కూడా పెంచాలని, పట్టణ పేదలకు పథకాన్ని వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర చట్టపరమైన హామీ కల్పించాలని, వ్యవసాయ మార్కెటింగ్ పై జాతీయ విధాన ముసాయి ఉపనసమరించుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్ మాట్లాడుతూ విభజిత ఆంధ్రప్రదేశ్కు కేంద్ర బడ్జెట్ లో ఇటువంటి కేటాయింపులు కేటాయించకపోవడం దుర్మార్గమన్నారు. సిపిఐ ఎంఎల్ నాయకులు ఎం ఎస్ సాయి మాట్లాడుతూ బడ్జెట్లో వెనుకబడిన జిల్లాల అభివృద్ధి కోసం నిధులు కేటాయించకపోవడం దుర్మార్గమన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ వెంకట్రావు మాట్లాడుతూ వ్యవసాయ కార్మికుల వలసలు నివారించేందుకు ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. వామపక్ష పార్టీలు సూచించిన ఎనిమిది అంశాలపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించి, బడ్జెట్లో మార్పులు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా నాయకులు కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ వృద్ధాప్య పెన్షన్లు, ఇతర సామాజిక భద్రత ప్రయోజనాల కోసం కేంద్రం కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె వీరారెడ్డి, ఎం విజయ, ప్రభాకర్, ముత్తన అంజయ్య, ఆర్ లక్ష్మి, సిపిఎం నాయకులు కాలం సుబ్బారావు, బి బాలకోటయ్య, రమేష్, కంకణాల రమాదేవి, బి రఘురాం, సిపిఐ ఎంఎల్ నాయకులు పరిటాల కోటేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు పద్మ, రాజశేఖర్ వామపక్ష పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## డి ఏం హెచ్ ఓ ను కలిసిన బీజేపీ నాయకులు



**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 19**

డి ఏం హెచ్ ఓ వెంకటేశ్వర్లు ను ఒంగోలు కలెక్టర్ ఆఫీస్ లో భారతీయ జనతా పార్టీ గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అపి శెట్టి ఉదయ్ శంకర్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్య క్రమం లో భారతీయ జనతా పార్టీ ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డి ఏం హెచ్ ఓ తో మాట్లాడుతూ గిద్దలూరు పట్టణము లో ప్రభుత్వ ఆసుపత్రి లో అన్ని విభాగాల లో వైద్య పరికరాలను, వైద్య అధికారులను నియామకము జరపాలని, అంతే కాకుండా ఆసుపత్రికి ఓ పీ లు ఎక్కువగా వస్తున్నాయి కావున అన్ని వ్యాధులకు సరిపడా మందులను సరఫరా అయ్యే విధంగా చూడాలని కోరారు . డి ఏం హెచ్ ఓ సానుకూలంగా స్పందించడం జరిగిందని అప్పిశెట్టి తెలిపారు.

## ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్‌లో ఖాతాదారులకు మెరుగైన సౌకర్యాలు.

**డిపాజిట్లపై అధిక వడ్డీ రేటు, లాకర్ సౌకర్యం.**

**లైఫ్ ఇన్సూరెన్స్ హెల్త్ ఇన్సూరెన్స్**

**మ్యూచువల్ ఫండ్స్ స్కీమ్స్.**

**కొమరోలు ఆంధ్ర ప్రగతి**

**గ్రామీణ బ్యాంకు మేనేజర్ మోహన్ కుమార్.**




**కొమరోలు పెన్ పవర్ ఫిబ్రవరి 19**

కొమరోలు లోని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకులో ఖాతాదారులకు మెరుగైన సౌకర్యాలు ,పథకాలు కల్పిస్తున్నామని ఆ బ్యాంకు మేనేజర్ మోహన్ కుమార్ తెలిపారు. తమ బ్యాంకులో పలు రకాల డిపాజిట్ పథకాలు ఉన్నాయని ,అంతేగాక వాటికి ఇతర బ్యాంకులతో పోల్చితే వడ్డీరేటు అధికంగా కల్పిస్తున్నట్లుగా ఆయన తెలిపారు .అంతేకాక తమ బ్యాంకులో ఖాతాదారుల సౌకర్యార్థం లాకర్ సౌకర్యం ఉన్నదని ,ఇంకా లైఫ్ ఇన్సూరెన్స్, హెల్త్ ఇన్సూరెన్స్ ,మరియు మ్యూచువల్ ఫండ్ పథకాలు ఉన్నాయన్నారు. కావున ఖాతాదారులు తమ ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు కల్పిస్తున్న సౌకర్యాలను, పథకాలను సద్వినియోగం చేసుకుంటూ బ్యాంకు అభివృద్ధికి సహకరించవలసిందిగా మోహన్ కుమార్ విజ్ఞప్తి చేశారు.ఆ కార్యక్రమంలో ఆ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## జ్ఞాన జ్యోతి కార్యక్రమం పై అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమం నిర్వహణ





**పెన్ పవర్ పామూరు ఫిబ్రవరి 19**

మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలకు బుధవారం మండల అంగన్వాడి సూపర్వైజర్ ఎంబీఎస్ పార్వతి ఆధ్వర్యంలో జ్ఞాన జ్యోతి కార్యక్రమం పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ప్రీ ప్రైమరీ స్కూల్లో బోధించడానికి జ్ఞాన జ్యోతి 120 రోజుల కార్యక్రమంలో 2వ రోజు భాగంగా అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. బుధవారం తెలుగు, గణితం బోధనపై శిక్షకులు నాగయ్య, సంపత్ కుమార్, సురేష్ బాబు అంగన్వాడి కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల డి నాగయ్య, కే సంపత్ కుమార్, సురేష్ బాబు , ఎంబీఎస్ పార్వతి, జి పద్మజ ప్రధానోపాధ్యాయుడు రామస్వామి, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ 395వ జయంతి వేడుకలు



**కార్పొరేషన్ ఒంగోలు, పెన్ పవర్ ఫిబ్రవరి 19**

ఒంగోలు మరాఠీ పాలెం లో ఆరె మరాఠా సంఘం ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ 395వ జన్మదినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. శివాజీ ప్రతిమ కు పలు సంఘాల నాయకులు పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా స్వయంసేవక్ సంఘ్ నెల్లూరు ప్రకాశం విభాగ ప్రచారక్ నవీన్ ఛత్రపతి శివాజీ మహారాజ్ ధీరత్వాన్ని వీరత్వాన్ని వారి తల్లి జిజియాబాయి మార్గదర్శనంలో వారు హిందూ సామ్రాజ్య స్థాపకునిగా ఎదిగిన తీరును, మొఘలాయి సైన్యాలకు పై దాడి చేసిన విధానాన్ని, హైదరాబాద్ నవాబుల కు వెన్నులో చలిపుట్టేలా చూపిన తెగువ తదితర విషయాలను కళ్ళకు కట్టినట్లుగా తెలిపారు. ప్రతి మాతృమూర్తి తల్లి జిజియాబాయిలా తమ బిడ్డలను శివాజీ లుగా తీర్చిదిద్దాలని ఈ సందర్భముగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆరె మరాఠా సంఘం గౌరవ అధ్యక్షులు శివాజీ విగ్రహ దాత దయుండే ప్రభాకర్, సంస్థ అధ్యక్షులు కాళే వెంకటేశ్వర్లు, కార్యదర్శి సోమాసి శివప్రసాద్, కోశాధికారి కాలే సుబ్బారావు, ఉపాధ్యక్షులు జాదాం తిరుమలరావు సభ్యులు కృష్ణమోహన్, గురుబ్రహ్మం, సతీష్, సుభాష్, ఆర్ఎస్ఎస్ ఒంగోలు నగర కార్య వాహ నాగ శ్రీను, డా. సింగోతు ఏడుకొండలు, విభాగ్ ప్రచారక్, నవీన్, మనోజ్, ప్రకాశం జిల్లా ప్రచారక్ మహేంద్ర, పి మాల కొండయ్య, ధనిశెట్టి రాము నాయుడు, పత్తిరంగమన్నర్, మండవ నాగేశ్వరరావు, విశ్వహిందూ పరిషత్ ప్రాంత సత్సంగ ప్రముఖ్ సామా సుబ్బారావు, పసుమర్తి వెంకటేశ్వర్లు, విహెచ్.పి జిల్లా ప్రచారక్ రాధా రమణ గుప్తా జంధ్యం, క్రెడై ఒంగోలు బిల్డర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే లక్ష్యం

## గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 19**

స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళా సాధికారత సాధించటమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు బుధవారం ఉదయం పట్టణంలోని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) కార్యాలయంలో నిర్వహించిన ఎస్ ఎల్ ఎఫ్ రిసోర్స్ పర్సన్స్ సమీక్షా సమావేశంలో గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గోన్నారు. ఈ సందర్బంగా మెప్మా సిబ్బంది ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నాడు మహిళలు ఆర్థికంగా ముందుకు వెళ్లాలనే దిశగా డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి మహిళా చైతన్యానికి పునాదులు వేసిన ఘనత సీఎం చంద్రబాబు దేనని గుర్తు చేశారు. మహిళల అభ్యున్నత కోసం ప్రభుత్వం ఎల్లపుడు ముందుంటుందని, సున్నా వడ్డీకే రుణాలు, చిరు వ్యాపారాలకు వడ్డీ లేని రుణాలు అందించటం జరిగిందని, మహిళా సంక్షేమానికి ఎన్డీయే ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఉపాధి రుణాల విషయంలో బ్యాంకర్లతో ఎటువంటి సమస్యలు ఉన్న తన ద్రుష్టికి తీసుకొస్తే వాటిని పరిష్కారం చేస్తానన్నారు. మెప్మా కార్యాలయంలో మరమ్మతులు, మంచినీటి సౌకర్యం కల్పిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, కమిషనర్ వెంకటదాసు, మెప్మా సి ఎమ్ ఎమ్ ప్రసాద్, స్థానిక కౌన్సిలర్ పెద్దవలి, పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, పట్టణ కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, నాయకులు, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.



## పొదిలి శివాలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న అసిస్టెంట్ కమిషనర్



**పొదిలి, పెన్ పవర్ ఫిబ్రవరి 19**

పొదిలి పట్టణంలోని నిర్మ మహేశ్వర స్వామి ఆలయాన్ని బుధవారం నాడు దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ పానకాలరావు సందర్శించారు ఈ సందర్భంగా ఆయన నిర్వహిస్తున్న స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు శివరాత్రి పర్వదిన సందర్భంగా జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు శివరాత్రి, రథోత్సవ కార్యక్రమాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అసిస్టెంట్ కమిషనర్ పానకాలరావు ఆదేశించారు ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎన్ నారాయణరెడ్డి, అర్చకులు, దేవదాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమ్మెకాలం హామీలను పరిష్కరించాలి

**- జిల్లా మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కమిటీ**




**కార్పొరేషన్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 19**

కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఎనిమిది నెలలు గడుస్తున్న ఈ ఎనిమిది నెలల్లో మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయకుండా, గత సమ్మె కాల ఒప్పందాలకు జీవోలను ఇవ్వకుండా ప్రభుత్వం కాలయాపన చేయడం సరైనది కాదని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు ) ప్రకాశం జిల్లా కమిటీ నాయకులు పేర్కొన్నారు. బుధవారం సిఐటియు జిల్లా కమిటీ సమావేశం ఒంగోలు నగర సిఐటియు జిల్లా కేంద్రంలో కే. సుబ్బరాయుడు అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి యూనియన్ జిల్లా కార్యదర్శి కొర్నేపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్మిక బ్రతుకులను కాంట్రాక్టర్లకు అప్పజెప్పడానికి, మళ్ళీ కార్మికులను వెట్టి చాకిరికి గురి చేయటానికి ఆప్కాస్ రద్దు విషయాన్ని క్యాబినెట్ మంత్రులు ప్రస్తావించడం వెనుక తెలుగుదేశం పార్టీ వ్యవహారం ఏమిటో కార్మికులకు చెప్పాలన్నారు. ఆప్కాస్ రద్దు చేస్తే కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, ప్రకాశం జిల్లాలో అన్ని మున్సిపాలిటీలలో స్థానిక సమస్యలు, క్యాజువల్ సెలవులు, పనిముట్లు, కనిగిరిలో క్యాజువల్ సెలవులు, గత సమ్మె కాలపు 17 రోజుల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పొదిలి పంచాయతీలో పెండింగ్ లో ఉన్న ఆరు నెలల హెల్త్ అలివెల్సుల బకాయిలను వెంటనే ఇవ్వాలని, ఈఎస్ఐ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పీఎఫ్ సమస్య పరిష్కారం చేయాలని కోరారు యూనియన్ గౌరవ అధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మున్సిపల్ కార్మికులు బతుకులు మారుస్తారని చంద్రబాబు హామీ మేరకు కార్మికులందరూ ఓట్లు వేసి గెలిపిస్తే ఇచ్చిన హామీలు అమలు చేయకుండా టిడిపి కార్యకర్తలకు ఏజెన్సీని అప్పజెప్పడానికి ప్రభుత్వం పూనుకోవడం కార్మిక వర్గాన్ని మోసం చేయడమే అన్నారు. ఆప్కాస్ రద్దు విషయాన్ని ఉపసంహరించుకోవాలని లేకుంటే కార్మికులందరినీ ఐక్యం చేసి భవిష్యత్తులో మున్సిపల్ కార్మికులు మరో పోరాటానికి సన్నద్ధమవుతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ పోకల కోటేశ్వరరావు, కే సామ్రాజ్యం, యు కుమారి, కే గోపి,టీ విజయమ్మ, పి కోటేశ్వరరావు, ప్రసాదు,మురళి, నాగేశ్వరరావు, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం

























**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 19**

రాష్ట్రాన్ని నాటుసారా రహితంగా మార్చడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని ఎక్సైజ్ , గనులు , భూగర్భవనరుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర చెప్పారు. ఇందుకోసమే ' నవోదయం - 2.0 ' కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. నాటు సారా తయారీ, వినియోగాన్ని నిర్మూలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ' నవోదయం - 2.0 ' రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని బుధవారం ఒంగోలులోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను ఉద్దేశించి మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో ప్రారంభించిన ప్రతి కార్యక్రమం గ్రాండ్ సక్సెస్ అవుతున్నట్లు చెప్పారు. అందుకే ఈ కార్యక్రమాన్ని కూడా ఒంగోలులో ప్రారంభించాలని నిర్ణయించామన్నారు. మన దేశానికీ, రాష్ట్రానికీ యువతే అంత్యంత ముఖ్యమైన సంపద అని మంత్రి వ్యాఖ్యానించారు. వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలు, ప్రజలపై ఉందన్నారు. గతంలో 2016లో నవోదయం కార్యక్రమంతో దాదాపు 10 జిల్లాల్లో నాటు సారాను నిర్మూలించామని చెప్పారు. ఆర్థికంగా, ఆరోగ్యపరంగా పేదలు చితికిపోకూడదన్న లక్ష్యంతోనే మరోసారి నవోదయం కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. గంజాయి, డ్రగ్స్, నాటుసారా విషయంలో యువత అప్రమత్తంగా ఉండాలని మంత్రి పిలుపునిచ్చారు. కల్తీ మద్యాన్ని నిషేధించి పాత బ్రాండ్లను పునరుద్ధరించామని, మద్యం తయారీ పై ప్రత్యేక నిఘా పెట్టి 12 రకాల పరీక్షలు చేసిన తర్వాతనే షాపులకు తరలించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. మరోవైపు గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు అక్రమ రవాణాను అడ్డుకునేలా ఈగల్ టీమ్స్ ఏర్పాటు చేశామన్నారు. గంజాయి, డ్రగ్స్ ఎక్కడ కనిపించినా, ఎక్కడ అమ్మకాలు జరుగుతున్నా 14405, 1972 నంబర్లకు కాల్ చేసి సమాచారం అందించాలని మంత్రి పిలుపునిచ్చారు. ఆరు నెలల్లో నూరు శాతం గంజాయి రహిత రాష్ట్రంగా ఏపీని తయారు చేసేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నామన్నారు. గంజాయి, డ్రగ్స్, నాటు సారా వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలపై గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పిస్తామని మంత్రి చెప్పారు. అభివృద్ధి పరంగానూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అమరావతి, పోలవరం ప్రాజెక్టులకు భారీగా నిధులు కేటాయించుకున్నామని చెప్పారు. నీటి వనరులను సమర్థంగా వినియోగించుకోవడం ద్వారా రాష్ట్రాన్ని సశ్యశ్యామలం చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పెట్టుబడులను ఆహ్వానించేందుకు ముఖ్యమంత్ర నారా చంద్రబాబు నాయుడు పడుతున్న శ్రమను ప్రతి ఒక్కరూ గుర్తించాలని ఆయన అన్నారు. ఇప్పటికే గృహ నిర్మాణం, గుంతలు రహిత రోడ్లు, ఉద్యోగ, ఉపాధి పై ప్రత్యేక కార్యాచరణ ప్రకటించామని, తాజాగా రాష్ట్రాన్ని నవోదయం వైపు అడుగులు వేయించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని మంత్రి వివరించారు. మరో మంత్రి శ్రీబాలవీరాంజనేయ స్వామి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ను నాటుసారా, డ్రగ్స్, మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా మార్చాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి , ఎక్సైజ్ శాఖ మంత్రి పని చేస్తున్నారని అన్నారు. అందుకే ప్రత్యేకంగా ఈగల్ వ్యవస్థను ఏర్పాటు చేసి బడ్జెట్లో రూ.100 కోట్లను కేటాయించినట్లు చెప్పారు. యువత నిర్వీర్యం కాకూడదనే ఆలోచనతోనే ప్రభుత్వం ఇన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఎక్సైజ్ అధికారులు కూడా ఇదే స్ఫూర్తితో క్షేత్రస్థాయిలో పనిచేయాలని ఆయన చెప్పారు. గత ఐదేళ్లలో మారుమూల ప్రాంతాల్లోని కాలేజీలలో కూడా డ్రగ్స్ దొరికిన సందర్భాలు ఉన్నాయని, ఈ పరిస్థితిని సమూలంగా మార్చడం పై దృష్టి సారించాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన రావు మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని, తమపై తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని వారికి సూచించారు. జిల్లాలో ఏ రూపంలోనూ మాదకద్రవ్యాలు లేకుండా చేసేలా చర్యలు చేపట్టిన అధికార యంత్రాంగానికి సహకరించాలని విద్యార్థులకు చెప్పారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ పశ్చిమ ప్రాంతంలోని మారుమూల గిరిజన ప్రాంతాలలో నాటుసారా తయారీని పూర్తిస్థాయిలో నిర్మూలించడంపై ప్రభుత్వం దృష్టి సాధించిందన్నారు. డ్రగ్స్ , నాటు సారా తయారీ, వినియోగాన్ని గుర్తిస్తే ఆ సమాచారాన్ని అధికారులకు తెలియజేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే మాట్లాడుతూ మాదకద్రవ్యాలు, నాటు సారా వినియోగం వలన కలిగే అనర్థాలపై విద్యార్థి దశ నుంచే అవగాహన కలిగి ఉండాలని అన్నారు. భవిష్యత్తు ఆశలను , ఆరోగ్యాన్ని డ్రగ్స్, నాటు సారా దెబ్బతీస్తాయని చెప్పారు. దర్శికి చెందిన ప్రముఖ వైద్యురాలు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యంపై శ్రద్ధతోనే ప్రభుత్వం నాటుసారా, ఇతర డ్రగ్స్ ను నిర్మూలించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. మన ఆరోగ్యం, మన కుటుంబ సభ్యుల ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందన్నారు. దేశ భవిష్యత్తుకు ఆధారమైన యువత నాటు సారా, డ్రగ్స్ వినియోగానికి దూరంగా ఉండాలని ఆమె పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మాట్లాడుతూ నాటు సారా, గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. వీటికి బానిసలుగా మారి భవిష్యత్తును, ఆరోగ్యాన్ని పాడుచేసుకోవద్దని సూచించారు. అటవీ ప్రాంతాలలో నాటుసారా తయారీ కాకుండా సిబ్బంది మరింత దృష్టి సారించి నాటుసారా రహిత జిల్లాగా ప్రకాశం జిల్లాను మొదటి స్థానంలో నిలిపేందుకు అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ ఏ.ఆర్. దామోదర్ మాట్లాడుతూ నాటు సారా, గంజాయి వంటి మాదకద్రవ్యాలకు తెలియని వయసులో బానిసలై కొంత మంది యువత తమ ఆరోగ్యాన్ని, కెరియర్ ను నాశనం చేసుకుంటున్నారని, కావున యువత డ్రగ్స్ ను వారి దరి చేరనియ్యరాదని, ఒకసారి డ్రగ్స్ కేసుల్లో పట్టుబడితే భవిష్యత్తులో ఉద్యోగాలు పొందలేరని తెలిపారు. విద్యార్థులు తమ తల్లిదండ్రుల కష్టాలు గుర్తెరిగి క్రమశిక్షణతో చదువుకోవాలన్నారు. జిల్లాలో డ్రగ్స్, గంజాయి, నాటుసారా నిర్మలన కొరకు పోలీస్ శాఖ ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. ప్రజలు మరియు విద్యార్థులకు వాటి వలన కలిగే దుష్ప్రభావాలు, పరిణామాలు గురించి పెద్ద ఎత్తున అవగాహన కల్పించటం, ఎన్ఫోర్స్మెంట్ ముమ్మరం చేయటం, చట్టపరమైన చర్యలు తీసుకోవటం, అవసరమైతే వారిపై పిడి యాక్ట్ నమోదు చేయడం కూడా జరుగుతుందన్నారు. ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్, ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ మాట్లాడుతూ నవోదయం కార్యక్రమం ప్రాధాన్యాలను, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు.

**కౌన్సిలింగ్‌తో బయటపడ్డాం...**

గంజాయికి బానిస అయ్యి ఆరోగ్యాన్ని, కుటుంబ సభ్యుల ప్రేమను కోల్పోయిన తమకు ఎక్సైజ్ అధికారులు కౌన్సిలింగ్ ఇప్పించారని, తిరిగి బాధ్యతాయుతమైన బిడ్డలుగా, తల్లిదండ్రుల ఆశలకు ప్రతిరూపాలుగా జీవించేలా చర్యలు తీసుకున్నారని ఈ సందర్భంగా ముగ్గురు యువకులు సభా వేదిక సాక్షిగా వివరించారు. నాటు సారా, డ్రగ్స్, గంజాయి వినియోగించడం వలన కలిగే దుష్ప్రభావాలను తెలియజేస్తూ సమాజంలో చైతన్యం నింపేలా రూపొందించిన ప్రత్యేక గీతాన్ని ఈ సందర్భంగా మంత్రులు, ఉన్నతాధికారులు విడుదల చేశారు. ఈ దిశగా ముద్రించిన పోస్టర్లను కూడా వారు ఆవిష్కరించారు. ఈ పాట రచించిన కడప జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వినోద్ ను మంత్రి కొల్లు రవీంద్ర ఈ సందర్భంగా సత్కరించారు. నాటు సారా, ఇతర మాదక ద్రవ్యాలను తాము వినియోగించబోమని, సమాజంలోనూ ఎవరు వాటి బారిన పడకుండా తమ వంతు బాధ్యతగా ప్రభుత్వ యంత్రాంగానికి సహకరిస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. వీటి వినియోగం వలన కలిగే అనర్థాలపై అవగాహన కల్పించేలా ఈ కార్యక్రమంలో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు విద్యార్థులను ఆలోచింపచేసాయి. నాటుసారా, డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ ఆవిష్కరణకు ఆకాంక్షగా పావురాలను, బెలూన్ లను మంత్రులు, ఉన్నతాధికారులు గాలిలోకి ఎగురవేశారు. అనంతరం ఎస్పీ కార్యాలయం నుంచి విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి బస్టాండ్ సెంటర్లో మానవహారం ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మ్యారీటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఖాజా మొహియుద్దీన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మహిళల భద్రత మనందరి భాధ్యత

## - జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 19**

మహిళలు,చిన్నారుల భద్రతే లక్ష్యంగా విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ అన్నారు. మహిళలు,చిన్నారుల భద్రతే లక్ష్యంగా బుధవారం ఒంగోలు పోలీస్ కల్యాణ మండపంలోని అన్ని పోలీస్ స్టేషన్ల మహిళా సిబ్బందితో బుధవారం జిల్లా ఎస్పీ సమావేశం నిర్వహించి పోలీస్ స్టేషన్లకు వచ్చే మహిళా ఫిర్యాదుదారుల పట్ల పోలీసులు ఎలా వ్యవహరించాలనే దానిపై అవగాహన కల్పించి పలు సూచనలు తెలియచేసారు. ప్రతి ఒక్క పోలీస్ స్టేషన్లో ఉమెన్ హెల్ప్ డెస్క్ (మహిళా సహాయక కేంద్రం) వద్ద మహిళా సిబ్బంది ఉండాలని, మహిళలు,బాలలు పోలీస్ స్టేషన్‌కు వివిధ రకాల సమస్యలతో వచ్చినప్పుడు భయపడకుండా వారి ఫిర్యాదులు నిర్భయంగా చెప్పగలిగే వాతావరణాన్ని పోలీస్ సిబ్బంది కల్పించాలని, ఫిర్యాదు చేయడానికి వచ్చిన మహిళలతో మర్యాదగా, గౌరవంగా మాట్లాడాలని, వారిని ప్రత్యేకంగా ఉన్న మహిళా సహాయక కేంద్రం కూర్చోమని చెప్పి, త్రాగటానికి నీరు అందించాలని, వారి సమస్యను ఓపికగా వినాలని, సమస్యలను పరిష్కరించడానికి అన్ని విధాలా ప్రయత్నించాలని సూచించారు. కొన్ని సందర్భాలలో సాక్ష్యాలను సేకరించాలని, వాటిని జాగ్రత్తగా సీజ్ చేయాలన్నారు. ఫిర్యాదులను గోప్యంగా ఉంచాలని, వారి వ్యక్తిగత సమాచారం, కేసు వివరాలను ఎవరితోనూ పంచుకోకూడదన్నారు. మహిళలకు అవసరమైన అన్ని సహాయాలను అందించాలని, వారికి న్యాయ సహాయం, వైద్య సహాయం లేదా ఇతర సహాయం వారికి అందించడానికి సిద్ధంగా ఉండాలన్నారు. మహిళలు, పిల్లల సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని, వారి ఫిర్యాదులపై వెంటనే చర్య తీసుకోని, కేసును త్వరగా విచారించి ముద్దాయిలకు శిక్షలు పడేవిధంగా అన్ని చర్యలు తీసుకోవాలని, మహిళల సమస్యలను పరిష్కరించడానికి మేము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నామని, మహిళల భద్రతకై మనమందరం కలిసి పనిచేయాలని, మహిళలు సురక్షితంగా ఉంటేనే మన సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. పాఠశాలలు,కళాశాలలో పోలీసు సిబ్బంది వెళ్లి గుడ్ టచ్ %ఇ% బ్యాడ్ టచ్, ఆకర్షణ ప్రేమ ప్రభావాలు, బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్ స్వీయ రక్షణలపై అవగాహన కల్పించాలన్నారు. మహిళా సిబ్బంది సంక్షేమం దృష్ట్యా ప్రతి పోలీస్ స్టేషన్ లోనూ ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందని, మహిళ సిబ్బంది కొరకు ప్రత్యేక మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామన్నారు. పలు విషయాలపై అవగాహన కల్పించి సిబ్బందికి ఉన్న సందేహాలను నిపుణులు నివృత్తి చేశారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, డిసిఆర్బి సిఐ దేవ ప్రభాకర్, ఆర్ఐలు రమణ రెడ్డి, సీతారామిరెడ్డి,ఒంగోలు టౌన్ మహిళా ఎస్సైలు రజియా సుల్తాన, అనిత,కృష్ణ పావని, సువర్ణ, ఆర్ఎస్సై సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## బుర్రా మధుసూదన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన వైసీపీ నాయకులు

**కృతజ్ఞతలు తెలిపిన నూతన వివిధ విభాగాల అధ్యక్షులు.**




గుడ్లూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 19: కందుకూరు వైయస్ఆర్ సీపీ ఇంచార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్ ను కందుకూరు పార్టీ కార్యాలయంలో గుడ్లూరు మండలానికి చెందిన నాయకులు, కార్యకర్తలు మరియు వివిద విభాగాల నూతన అధ్యక్షులు కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు బుధవారం తెలిపారు. ఈ సంధర్భంగా బుర్రాకు పుష్పగుచ్ఛం అందజేసి ధన్యవాదాలు తెలిపి, శాలువాతో ఆయనను సత్కరించారు. ఇటీవల ప్రకటించిన వైసీపీ నూతన కమిటీలో వివిధ విభాగాలకు ఎన్నికైన నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షులు కాపులూరి మధుసూదన్ మరియు నియోజకవర్గం స్టూడెంట్ వింగ్ అధ్యక్షులు కర్పూరపు అశోక్ లు బుర్రాకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కొంత సమయం బుర్రా వారితో కలసి పలు విషయాలపై చర్చించారు. నూతనంగా వివిధ విభాగాలకు ఎన్నికైన వారు తమ భాధ్యతను సక్రమంగా నిర్వహించి పార్టీకి మంచిపేరు తీసుకురావాలని అన్నారు. అదేవిధంగా పార్టీ నాయకులు, యువ నాయకులు, అధ్యక్షులు వైసీపీ పార్టీని ప్రజల్లోకి మరింత ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుడ్లూరు మండలం కు చెందిన నాయకులు, నూతన కమిటీ సభ్యులు, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ధైర్యానికి ప్రతిరూపం చత్రపతి శివాజీ.

**నేటి తరాలకు స్ఫూర్తి ప్రదాత**

**పెన్ పవర్, పామూరు, ఫిబ్రవరి 19**

ధైర్యసాహసాలకు మారు రూపం. ఎత్తుకు పైఎత్తు వేసే అపర చాణక్యుడు, హిందు ధర్మం కాపాడిన దురంధరుడు, పరాయిలకు సింహస్వప్నం అయిన శివాజీ మహారాజ్ అని అన్నారు. చత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతి వేడుకలను చత్రపతి శివాజీ యువసేన కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం సిఎస్ పురం రోడ్డులోని చత్రపతి శివాజీ నగర్ లో మండల టిడిపి అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, పండిటి హరీష్ చిత్రపటానికి పాలాభిషేకం అనంతరం జెండా వందనం జ్యోతి ప్రలాజన కేక్ కటింగ్ చేశారు. జ్యోతి ప్రజ్వలన చేసి , జెండా ను ఆవిష్కరించి, శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి పాలాభిషేకం చేశారు . అనంతరం పట్టణంలో సిఎస్.పురం రోడ్డు నుండి నెల్లూరు రోడ్డు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఛత్రపతీ శివాజీ మహారాజ్ స్వరాజ్యం కోసం, ధర్మస్థాపన కోసం ఎంతో పోరాటం చేశారు. ఎంతో మంది కరుడుగట్టిన రాజుల్ని సైతం ఎదిరించి మట్టికరిపించారు. ఆయనలో ఉన్న ధైర్యసాహసాలు, మంచి తనం, అన్యాయంను ఎదుర్కొనే సాహసం, ధర్మస్థాపనకు, అధర్మంను కూకటి వేళ్లతో పేకిలి వేశారు. అంతే కాకుండా దేశం కోసం ప్రాణాలు సైతం అర్పించాలని మంచి సందేశాన్ని దేశ ప్రజలకు ఇచ్చారు. శివాజీ జయంతి కేవలం ఒక ఉత్సవమే కాదు, భారతీయ సంస్కృతి, ఆత్మగౌరవం, ధైర్యానికి ప్రతీక. ఆయన జీవిత స్ఫూర్తిని నేటి తరానికి అందించడమే నిజమైన జయంతి ఉత్సవం. అలాంటి గొప్ప యోధుడి అడుగు జాడల్లో మనం అంతా నడవాలని వారు అన్నారు. తెదేపా నాయకులు యారవ శ్రీనివాసులు రాష్ట్ర టిడిపి నాయకులు అడుసుమల్లి ప్రభాకరరావు బిజెపి రాష్ట్ర నాయకులు కోండిశెట్టి రమణయ్య ఒంగోలు పార్లమెంట్ టీడీపీ కమిటీ కార్యదర్శి సయ్యద్ అమీర్ బాబు మాజీ ఎంపీటీసీ సభ్యులు ఇర్రి కోటిరెడ్డి గుంటుపల్లి శ్రీనివాసులు, మెంట నరసింహారావు, పందిటీ హరీష్, షేక్ కావేరి రసూల్,, రాష్ట్ర ట్రెజరర్ జగదాబి మాల్యాద్రి జాజం శ్రీనివాసులు మహిళ నాయకురాలు రమణమ్మ, ఏ శ్రీనివాసులు, డి రామాంజనేయులు, డి.శంకర్, బజరంగ్ దళ్ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.




# ప్రతి రైతుకు యూనిక్ ఐడి తప్పనిసరి




**పీసీపల్లి పెన్ పవర్ ఫిబ్రవరి 19**

ప్రతి రైతుకు ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య (యూనిట్ ఐడి) తప్పని సరిగా పొందాలని ఏఓ ప్రకాశ్ అన్నారు. బుధవారం మండలంలోని గుంటుపల్లి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రతి రైతు యూనిక్ ఐడి పొందాలని తెలియజేశారు. మరియు పెద అలవలపాడు, చిన్న వరిమడుగు ఇర్లపాడు, పీసీపల్లి గ్రామ సహాయకుల పనితీరు పరిశీలించి తొందరగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖాధికారి ప్రకాశ్ 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య గురించి పలు విషయాలను వివరించారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా ఆధునీకరణ చేయుటకు కేంద్ర ప్రభుత్వం రైతులకు 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య ఆధార్ కార్డు తరహాలో రైతులకు అందించనుంది. కావున భూమి ఉన్న ప్రతి రైతు కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వివిధ పథకాలు రాయితీలు పొందాలంటే ఈ 11 అంకెల విశిష్ట సంఖ్య నమోదు (ఫార్మర్ రిజిస్ట్రీ) తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని చెప్పారు. రాష్ట్రంలోని భూమి గల ప్రతి రైతుకు ఒక ప్రత్యేక రైతు గుర్తింపు సంఖ్యను ఇవ్వడం ద్వారా వ్యవసాయ సేవలను సులభతరం చేసి పారదర్శకంగా మరింత అందుబాటులోకి తీసుకొని రావటం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం సమన్వయంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ బృహత్తరమైన కార్యక్రమం చేపట్టారని వివరించారు.

**రైతు గుర్తింపు సంఖ్య నమోదు ప్రక్రియలో ముఖ్యాంశాలు:**

రైతు గుర్తింపు సంఖ్య అనేది రైతు రిజిస్ట్రీ పోర్టల్ లో నమోదు చేసిన తర్వాత భూమి గల ప్రతి రైతుకు కేటాయించబడే ప్రత్యేక గుర్తింపు సంఖ్య.ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, ఇతర వ్యవసాయ సంబంధిత సేవలను పొందడానికి ఈ సంఖ్య అధికారిక గుర్తింపుగా పనిచేస్తుంది. రైతుకు చేకూరే ప్రయోజనాలు ఈ విశిష్ట సంఖ్య అర్హులైన భూమిగల రైతులు గుర్తించడంలో తోడ్పడి వారికి ప్రభుత్వం నుండి వచ్చు వివిధ సబ్సిడీలు, పంటల బీమా వంటి ప్రయోజనాలు పొందేలా చేస్తుంది.ప్రభుత్వం అందించే పథకాలు నిరవధికంగా పొందేందుకు ఈ సంఖ్య ఉపయోగపడుతుంది.

11 అంకెల విశిష్ట సంఖ్య నమోదు (ఫార్మర్ రిజిస్ట్రీ) పూర్తి చేసుకున్న రైతులకు దిగువ తెలిపిన ప్రభుత్వ పథకాలు వర్తించును.

1.పీఎం కిసాన్ చెల్లింపులు
2.అన్నదాత సుఖీభవ
3.పంటల భీమా
4.పంట రుణాలపై వడ్డీ రాయితీ
5.రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు,
6.రాయితీ పై సూక్ష్మ పోషకాలు,
7.సూక్ష్మసేద్యం పై రాయితీ,
8.పంట రుణాలు
9.పెట్టుబడి సాయం

**నమోదు విధానం:** రైతులు దిగువ తెలిపిన పత్రాలను తీసుకుని గ్రామంలో రైతు సేవా సిబ్బందిని కలిసి రైతు గుర్తింపు సంఖ్య (11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య) పొందే ప్రక్రియను పూర్తి చేసుకోవలసిందిగా మనవి చేస్తున్నాము.

1.ఆధార్ నెంబర్
2.ఆధార్ అనుసంధారిక ఫోన్
3.భూమి రికార్డులు వివరములు (పట్టాదారు పాస్ బుక్ /1బి అడంగల్)

పూర్తి వివరాలు రైతు సేవా కేంద్రంలో గ్రామ సహాయకులను సంప్రదించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, శ్రావణి అఖిల్ శ్రీనివాస్ రెడ్డి మనోహర్ తదిత రైతులుఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## రైతు ద్రోహి జగన్మోహన్ రెడ్డి - రాష్ట్ర ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర

## జగన్ డ్రామాలు ప్రజలు నమ్మరు - రాష్ట్ర సాంఘిక సంక్షమ శాఖ మంత్రి డాక్టర్. డోలా



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 19**

రైతు, దళిత ద్రోహి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి అని రాష్ట్ర ఎక్సైజ్, గనులు, భూగర్భవనరుల శాఖామంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. బుధవారం ఒంగోలు వచ్చిన ఆయన నగరంలోని గుంటూరు రోడ్డులోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి డా. డోల శ్రీబాలవీరాంజనేయ స్వామితో కలిసి మాట్లాడారు. ఐదేళ్ళ వైసిపి పాలనలో ప్రజలు నరకం చూశారన్నారు. ఆ నరకాన్ని భరించలేక రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారనన్నారు. జగన్ రెడ్డికి బుద్ధి వచ్చేలా 11 సీట్లకే పరిమితం చేశారని, అయినా జగన్ లో అహం తగ్గలేదని మండిపడ్డారు. ఐదేళ్ల పాలనలో అన్నదాతలు ఎన్నో అవస్తలు పడ్డారని, వేల సంఖ్యలో రైతులు, కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని గుర్తు చేశారు. ఇప్పుడు మాత్రం అన్నదాతల వద్దకు వెళ్లి జగన్ మొసలి కన్నీరు కార్చడం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నా కూడా గుంటూరు మిర్చీ యార్డ్ వద్దకు వచ్చి జగన్ హంగామా సృష్టించారన్నారు. జగన్ ఆడే డ్రామాలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. జైల్లో ఉన్న ముద్దాయి వల్లభనేని వంశీ పరామర్శకు వెళ్లి నోటికి ఇష్టమెఇచ్చినట్లు మాట్లాడటం సరికాదన్నారు. రాజకీయ బిక్ష పెట్టిన తెలుగు దేశం పార్టీ కార్యాలయాన్ని ధ్వంసం చేసిన కేసులో అన్నీ ఆధారాలతోనే వంశీని అరెస్ట్ చేసిన సంగతి గుర్తు పెట్టుకోవాలన్నారు. చట్టం ముందు అందరూ సమానులే అని రెడ్ బుక్ ను తలుచుకుంటే వైసిపి నేతలకు నిద్ర కూడా పట్టడం లేదన్నారు. గత ఐదేళ్ళల్లో చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని ఇష్టానుసారంగా వ్యవహరించిన ప్రతీ ఒక్కరిని చట్టం ముందు దోషులుగా నిలబెడతామన్నారు. మద్యం స్కాంపై సిఐడి విచారణ జరుగుతుందని త్వరలోనే అసలు దొంగలు బయటకు వస్తారని తెలిపారు. మద్యం పాలసీలో జరిగిన అవకతవకలపై విచారణ చేపట్టగానే ఫైళ్ళు దగ్ధం అవ్వడం వెనుక ఎవరు ఉన్నారో రాష్ట్ర ప్రజలందరికి తెలుసు అన్నారు. త్వరలోనే అందరి లెక్కలు తేలుస్తామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి డా. డోలశ్రీబాలవీరాంజనేయస్వామి మాట్లాడుతూ జగన్ చేసిన ఐదేళ్ల పాపాలకు కూటమి ప్రభుత్వం ప్రాయశ్చిత్తం అనుభవిస్తున్నారని ఎద్దేవా చేశారు. రైతులను నట్టేట ముంచిన జగన్ నేడు అన్నదాతల వద్దకు వెళ్లి మొసలి కన్నీరు కార్చుడం విడ్డూరంగా ఉందని ఎన్ని డ్రామాలు చేసిన ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. జగన్ భాష మార్చుకోవాలని ప్రజలు తిరస్కరించినా తన వైఖరి మార్చుకోవడం లేదన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించి గుంటూరు మిర్చీ యార్డ్ కు వెళ్లి జగన్ హంగామా సృష్టించారని కోడ్ ను ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్ ను కోరారు. ఎన్ని డ్రామాలు, నాటకాలు ఆడినా రాష్ట్ర ప్రజలు నమ్మే పరిస్థితి లేదని మంత్రి స్వామి అన్నారు. ఈ పత్రికా సమావేశంలో ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్, మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి, సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్, కనిగిరి శాసన సభ్యులు డా. ఉగ్ర నరసింహారెడ్డి, దర్శి ఇన్చార్జ్ గొట్టిపాటి లక్ష్మిలు ఉన్నారు.

## రైతు విశిష్ట సంఖ్య తో బహుళ ప్రయోజనాలు





**దొనకొండ ఫిబ్రవరి 19 పెన్ పవర్**

మండలంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతు సేవా కేంద్రాల్లో రైతులకు అగ్రి స్టాక్ వెబ్సైటు ద్వారా రైతులకు ఇస్తున్న విశిష్ట సంఖ్య తో బహుళ ప్రయోజనాలు ఉన్నాయని మండల వ్యవసాధికారి యన్. లక్ష్మి నారాయణ తెలియజేస్తున్నారు. ఈ రోజు పొలం పిలుస్తోంది కార్యక్రమం లో భాగంగా మంగినపూడి రైతు సేవా కేంద్రం లో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశం లో మాట్లాడుతూ సాగు పొలం వున్న ప్రతి రైతుకూ 11 అంకెల విశిష్ట సంఖ్యను గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా అందజేస్తున్నట్టు తెలిపారు. గ్రామ సిబ్బందికి సహకరించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పీఎం కిసాన్, రాష్ట్ర ప్రభుత్వ ఇవ్వబోయే అన్నదాత సుఖీభవ, రాయితీ విత్తనాలు, సున్నా వడ్డీ పంట రుణాలు మొదలగు వాటికి ఇప్పుడు ఇచ్చే విశిష్ట సంఖ్య తప్పనిసరని తెలిపారు. రైతులు పొలం పాస్ బుక్, ఆధార్ కార్డు, ఆధార్ సంఖ్య కి లింక్ అయిన ఫోన్ నెంబర్ తీస్కొని మీ గ్రామం లోనే వున్న రైతు సేవా కేంద్రానికి వెళ్లాలని కోరారు. అనంతరం సాగులో వున్న మిరప పొగాకు పంటలని రైతులతో కలిసి పరిశీలించారు.రుద్ర సముద్రం గ్రామంలో ఎన్టీఆర్ సెంటర్ లో రైతులకు విశిష్ట సంఖ్య పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో రెండు గ్రామాల రైతులు వ్యవసాయ విస్తరణ అధికారి జి. యోగేశ్వర రావు, గ్రామ వ్యవసాయ సహాయకురాలు పి. రాధిక పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ టాలెంట్ టెస్ట్ పోటీలలో విజేతలకు బహుమతులు పంపిణీ



**కొమరోలు పెన్ పవర్ ఫిబ్రవరి 19**

చత్రపతి శివాజీ జయంతోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం నిర్వహించిన చత్రపతి శివాజీ టాలెంట్ టెస్ట్ పోటీలలో విజేతలకు బహుమతులు అందించామని టాలెంట్ టెస్ట్ పోటీల నిర్వాహకులు జాజం రమేష్ బ్రదర్స్, ఎఫ్ బి ఓ లక్ష్మీనారాయణ తెలిపారు.కొమరోలు లోని పబ్లిక్ స్కూల్ ఆవరణలో బుధవారం నిర్వహించిన టాలెంట్ టెస్ట్ కు కొమరోలు లోని సర్వైట్ హై స్కూల్, నరేష్ రెడ్డి హై స్కూల్ ,కొమరోలు పబ్లిక్ స్కూల్ ,సాయి హర్ష స్కూల్ తదితర పాఠశాలల నుంచి 260 మంది విద్యార్థులు పాల్గొన్నారని వారు తెలిపారు. వారిలో ప్రథమ, ద్వితీయ ,తృతీయ బహుమతులు సర్వైటింగ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు కైవసం చేసుకున్నారని చెప్పారు. ఆ పాఠశాలలకు చెందిన 8వ తరగతి విద్యార్థి బి పవన్ కుమార్ ప్రథమ బహుమతి పొందగా ,అదే పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి జీ చరిత ద్వితీయ బహుమతి ,అదే పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి ఎస్ స్నేహలత రెడ్డి తృతీయ బహుమతి పొందాలని వారు చెప్పారు. విజేతలకు బహుమతులు అందించి అభినందించారు. ఆ కార్యక్రమంలో పలు పాఠశాల ఉపాధ్యాయులు ,శివాజీ నగర్ లోని ఆరె మరాఠీ కాలనీ పెద్దలు, సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే నాగార్జున రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్న రమణారెడ్డి, వెంకటేశ్వరరావు

**పొదిలి, పెన్ పవర్ ఫిబ్రవరి 19**

గిద్దలూరు వైకాపా ఇన్చార్జి, మాజీ శాసనసభ్యులు కేపీ నాగార్జున రెడ్డిని బుధవారం నాడు వైకాపా రాష్ట్ర కార్యదర్శి కె.వి రమణారెడ్డి, కంభం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వై వెంకటేశ్వరరావు లు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు రాష్ట్ర వైయస్సార్ పార్టీ కార్యదర్శిగా కె.వి రమణారెడ్డి ని ఆ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి నియమించారు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కెవి రమణారెడ్డి తో పాటు వై వెంకటేశ్వరరావు మాజీ ఎమ్మెల్యే నాగార్జున రెడ్డిని కలుసుకున్నారు ముందుగా మాజీ ఎమ్మెల్యే నాగార్జున రెడ్డిని శాలువా, బొకేతో సన్మానించారు అలాగే తనకు రాష్ట్ర పార్టీ పదవి వచ్చేందుకు సహకరించిన నాగార్జున రెడ్డికి రమణారెడ్డి తో పాటు ఆయన స్నేహితుడు వెంకటేశ్వరరావు కూడా కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు మంగాపురం సర్పంచ్ ప్రకాష్ రెడ్డి, పాములపాడు సర్పంచ్ పి కోదండరామిరెడ్డి తదితరులు కూడా పాల్గొన్నారు.



# చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా భారీ ర్యాలీ







**కందుకూరు, పెన్ పవర్ ఫిబ్రవరి 19**

చత్రపతి శివరాజ్ మహారాజ్ జయంతి సందర్భంగా విశ్వహిందూ పరిషత్, ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కందుకూరు పట్టణంలో శ్రీ స్కంద పురి ఉద్యానవనం పక్కన ఉన్న బజరంగీ సెంటర్ వద్ద నుంచి పోస్ట్ ఆఫీస్ సెంటర్ మీదుగా పామూరు రోడ్డు వరకు సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. శివాజీ మహారాజ్ కి జై అంటూ హిందూ బంధువులందరూ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కందుకూరు ఆర్ఎస్ఎస్ ఖండ సంచాలక్ డాక్టర్ తన్నీరు మల్లికార్జునరావు మాట్లాడుతూ ఈరోజు సనాతన హిందూ ధర్మం, హిందూ దేవాలయాలు ఉన్నాయంటే అది కేవలం చత్రపతి శివాజీ మహారాజ్ పుణ్యమే అని అన్నారు. మనదేశంలో ఉన్న ప్రతి ఒక్కరూ మన దేశాన్ని ప్రేమించాలని, మన దేశంలో ఉంటూ ఇతర దేశాల్ని ప్రేమించి, మన దేశాన్ని ద్వేషించే వాళ్లు వారికి నచ్చిన దేశాలకు వెళ్ళిపోవచ్చు అని డాక్టర్ తన్నీరు మల్లికార్జున అన్నారు. ఈ భారీ ర్యాలీ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్న బాలుడు వేసిన శివాజీ వేషం అందరినీ ఆకట్టుకుంది. విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు ఉప్పుటూరి కొండపనాయుడు, బిజెపి నాయకులు ఘట్టమనేని హరిబాబు రాఘవయ్య, రాఘవ, రాజేష్, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, హిందువులు చక్క వెంకట కేశవ, కళ్యాణ్ పాల్గొన్నారు.

## నేడు పలు గ్రామాలకు విద్యుత్తు అంతరాయం

**కందుకూరు పెన్ పవర్ ఫిబ్రవరి 19**

నేషనల్ హైవే 167 బి రోడ్డు ఎక్స్టెన్షన్ లో భాగంగా రోడ్డుకు అడ్డుగా ఉన్నటువంటి లైన్ ను తొలగించే క్రమంలో ఓగూరు వద్ద ఉన్నటువంటి 33/11 కేవీ సబ్ స్టేషన్ నందు ఉదయం 09:30 నిమిషాల నుండి మధ్యాహ్నం 04:30 నిమిషాల వరకు సబ్స్టేషన్ కి విద్యుత్ సరఫరా నిలుపుదల చేయబడును అని రూరల్ అసిస్టెంట్ ఇంజనీర్ నరసింహం తెలిపారు. కావున ఈ సబ్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి ఓగూరు, పలుకూరు, పంట వారి పాలెం,పత్తిపాటి వారి పాలెం, రెడ్డిపాలెం, వెంకన్నపాలెం,ఉన్నం వారిపాలెం, గనిగుంట దివివారి పాలెం గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయబడును అని తెలిపారు. పైన తెలిపిన గ్రామాలకు త్రీఫేస్ సప్లై పని అయిపోయిన తరువాత ఇవ్వబడును అని తెలిపారు. కావున ఈ గ్రామాల ప్రజలు విద్యుత్ శాఖ కు సహకరించాలని కోరారు.

## వ్యాస రచనా పోటీల్లో శ్రీ ప్రతిభ కళాశాల విద్యార్థుల ప్రతిభ




**కందుకూరు పెన్ పవర్ ఫిబ్రవరి 19**

భారతదేశ 75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఇంద్రప్రియదర్శిని లా కళాశాల నిర్వహించిన వ్యాస రచనా పోటీలో శ్రీ ప్రతిభ కళాశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు.జిల్లా స్థాయిలో శ్రీ ప్రతిభ కళాశాల విద్యార్థిని కే.వి. సాయి లక్ష్మీ హర్షిణీ మూడో స్థానాన్ని సాధించి కళాశాల గౌరవాన్ని పెంచారు. అదేవిధంగా, కందుకూరు శ్రీ ప్రతిభ కళాశాల విద్యార్థి సుంకే యశ్వంత్ సాయ్, విద్యార్థిని నిహారిక, తమ ప్రతిభను నిరూపించుకొని ప్రోత్సాహక బహుమతులు అందుకున్నారు. విజేతలు బుధవారం ఉదయం 10:00 గంటలకు నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా దామచర్ల సత్యలత పాల్గొని విజేతలకు అవార్డులను అందించారు. బహుమతులు అందుకున్న విద్యార్థులను శ్రీ ప్రతిభ కళాశాల చైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ నల్లూరి రామాంజనేయులు, సీఈవో నల్లూరి జయప్రకాష్ నారాయణ తదితరులు అభినందనలు తెలిపారు.

## మంచి మిత్రుణ్ణి కోల్పోవడం ఎంతో బాధాకరం

**సినీ దర్శకుడు నిర్మాత నటుడు ఉప్పు రమేష్**

**కందుకూరు పెన్ పవర్ ఫిబ్రవరి 19**

చిన్న పంతులు లాంటి మంచి మిత్రుని కోల్పోవడం ఎంతో బాధాకరమని వీడే మన వారసుడు చిత్ర నిర్మాత దర్శకుడు నటుడు ఉప్పు రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. చిమ్మిలి మాలకొండయ్య చౌదరి (చిన్న పంతులు) మరణ వార్తను తెలుసుకొని రమేష్ తనకున్న సినీ షూటింగ్ ను ఆపుకుని హుటాహుటిన బయలుదేరి వి ఆర్ కోట వచ్చి తన మిత్రుడైన చిన్న పంతులు పార్థివ దేహానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ వయసుతో నిమిత్తం లేకుండా స్నేహానికి ప్రాణమిచ్చే చిన్న పంతులు మరణం తనకి తీరని లోటు అని రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. కలల పట్ల ఎంతో మక్కువ ఉన్న కళాకారుడైన చిన్న పంతులతో ఉన్న జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఎప్పుడూ ఆప్యాయంగా చిరునవ్వుతో పలకరించే చిన్న పంతులు మన మధ్య నుండి వెళ్లిపోవడం తనకెంతో తీరని లోటు అని రమేష్ అన్నారు.





## టెన్త్ పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధం చేసేందుకే టాలెంట్ టెస్ట్ నిర్వహణ

**కొమరోలు లోని ప్రగతి జూనియర్ కళాశాలలో టెన్త్ విద్యార్థులకు నిర్వహించిన టాలెంట్ టెస్ట్ పోటీలు**

**టాలెంట్ టెస్ట్ పోటీలలో పాల్గొన్న పలు పాఠశాలల విద్యార్థులు**

**ప్రశ్నాపత్రం విడుదల చేసిన ప్రగతి కళాశాల డైరెక్టర్ సందీప్ రెడ్డి, పలు పాఠశాలల ఉపాధ్యాయులు.**







**కొమరోలు పెన్ పవర్ ఫిబ్రవరి 19**

10వ తరగతి విద్యార్థులను వచ్చే నెలలో ప్రభుత్వం నిర్వహించనున్న పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధం చేయడంతో పాటు విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకత, మేధాశక్తిని వెలిగి తీసేందుకు తమ కళాశాలలో టాలెంట్ టెస్ట్ పోటీలు నిర్వహించామని కొమరోలు ప్రగతి జూనియర్ కళాశాల డైరెక్టర్ సందీప్ రెడ్డి తెలిపారు. బుధవారం ప్రగతి జూనియర్ కళాశాలలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్ పోటీలకు కొమరోలు లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సర్వేట్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, అల్లినగరంలోని మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ హై స్కూల్ ,రాజుపాలెం లోని జిల్లా పరిషత్ హై స్కూల్, రాజుపాలెంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు 210 మంది హాజరయ్యారు. ఆ సందర్భంగా టాలెంట్ టెస్ట్ పత్రాలను ప్రగతి జూనియర్ కళాశాల డైరెక్టర్ సందీప్ రెడ్డి ,అధ్యాపకులు సునీల్ ,ప్రభుత్వ ఉన్నత పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు విశ్వరూప చారి, అల్లినగరం హైస్కూలు గణిత ఉపాధ్యాయులు ఎస్ చంద్రమోహన్ తోపాటు పలు పాఠశాల ఉపాధ్యాయులు విడుదల చేశారు .అనంతరం విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ పోటీలు నిర్వహించారు. ఇంగ్లీష్ మీడియం లో 100 బిట్లు తో వంద మార్కులకు పదవ తరగతి సిలబస్ లోని హిందీ సబ్జెక్టును మినహాయించి మిగిలిన అన్ని సబ్జెక్టులకు సంబంధించిన మల్టీ ప్రశ్నలతో ప్రశ్నపత్రం రూపొందించామని ,విద్యార్థులకు రెండు గంటల పాటు సమయం కేటాయించామని డైరెక్టర్ సందీప్ రెడ్డి తెలిపారు. టాలెంట్ టెస్టులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రథమ, ద్వితీయ ,తృతీయ విజేతలుగా ఎంపిక చేయడమే కాకుండా ప్రతి పాఠశాల నుండి ఒక విద్యార్థిని విజేతగా ఎంపిక చేస్తామని ఆయన తెలిపారు .తమ కళాశాలలో ఈ నెల 21వ తేదీ నిర్వహించనున్న ఫేర్వెల్ పార్టీ సందర్భంగా ఏర్పాటు చేయనున్న కార్యక్రమంలో విజేతలకు బహుమతులు అందజేస్తామని సందీప్ రెడ్డి తెలిపారు. ఆ కార్యక్రమంలో ప్రగతి జూనియర్ కళాశాల యాజమాన్యం ,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గుడారాల పండుగకు ఏర్పాట్లు

**దొనకొండ ఫిబ్రవరి 19 పెన్ పవర్**

హోసన్న మందిరం ఆధ్వర్యంలో ప్రతి ఏడాది నిర్వహించే గుడారాల పండుగను ఈ ఏడాది గుంటూరు శివారులోని గోరంట్ల గ్రామంలో కాకుండా మండల పరిధిలోని రేపల్లె గ్రామంలో నిర్వహించాలని హోసన్నా మందిరం పెద్దలు నిర్ణయించారని పాస్టర్ అనిల్ తెలిపారు మంగళవారం ఆయన ఏర్పాట్ల గురించి వివరిస్తూ హోసన్న మందిరం వ్యవస్థాపకులు ఏసన్న మొదటి చర్చి రేపల్లె గ్రామంలో నిర్మాణం చేసినందు వల్ల ఈ పవిత్ర ప్రదేశంలో 48వ గుడారాల పండుగ నిర్వహించాలని నిర్ణయించనున్నారు మార్చి 6 వ తేదీ సాయంత్రం నుంచి 9వ తేదీ మధ్యాహ్నం వరకు గుడారాల పండుగ నిర్వహిస్తామని తెలిపారు వచ్చే లక్షలాదిమంది హోసన్నా విశ్వాసులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు సుమారు వెయ్యికి పైగా మరుగుదొడ్లు వచ్చిన విశ్వాసులందరికీ భోజన వసతి పార్కింగ్ తో పాటు వైద్య సౌకర్యాలు కల్పిస్తామన్నారు సుమారుగా 10,000 మంది వాలంటీర్లు పనిచేస్తారని అలాగే పోలీస్ శాఖ వారి సహకారం తీసుకుంటామన్నారు గుంటూరు విజయవాడ సత్తెనపల్లి నుంచి గుడారాల పండుగ వేదిక వద్దకు ప్రత్యేక బస్సులు ఆర్టీసీ వారు నడుపుతారన్నారు అనకాపల్లి నుండి భీమవరం మీదుగా ఆ గుడారాల పండుగకు ప్రత్యేక రైతులు విశ్వాసులు తరలి వస్తారన్నారు ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల నుండి కాక ఉత్తరాంధ్ర రాయలసీమ జిల్లాల నుండి భక్తులు లక్షలాది మంది ఈ పండుగకు తరలి వస్తారన్నారు ప్రార్థనా ప్రార్థన మందిరాలను పరిశుభ్రంగా ఉంచడానికి ప్రత్యేక చర్యలు చేయబడుతున్నామన్నారు ప్రసన్న మందిరం కు సుమారు 20 ఎకరాల భూమి ఉండగా మిగిలినది రైతుల నుంచి సుమారు 100 ఎకరాలు లూజుకు తీసుకొని ఏర్పాటు చేస్తున్నామన్నారు గుడారాల పండుగకు వచ్చు విఐపి లకు భక్తులకు ఇబ్బందులు కలగకుండా వేర్వేరు మార్గాలు ఏర్పాటు చేశామన్నారు.

## 6,7,9 వీలీనంపై ఎస్ఎంసి సభ్యులు ఆందోళన

**లింగసముద్రం పెన్ పవర్, ఫిబ్రవరి 19**

మండలంలోని పెద్ద పవని గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమికోన్నత ఉర్దూ పాఠశాలను లో పెద్ద పవనిలో 6,7,8 తరగతుల విలీనం విషయంపై ఎస్ఎంసి సభ్యులు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ పెద్దలు నిరసన కార్యక్రమం చేపట్టారు. పెద్దపవని గ్రామంలో యూపీ ఉర్దూ పాఠశాల 1947 వ సంవత్సరంలో స్థాపించబడింది .ఈ పాఠశాల స్థాపన కొరకు ఆనాటి పూర్వ గ్రామ పెద్దలు ఎంతో కష్టపడి స్థాపింప చేసినారు . గత కొన్ని సంవత్సరముల నుండి ఈ పాఠశాలలో గతంలో నుండి ప్రస్తుతం వరకు ఎంతో మంది ఉపాధ్యాయులు కష్టపడి అభివృద్ధి చేసినారు.ఇలా అభివృద్ధి చెందుతున్న పాఠశాలను 117 సవరణ ఉత్తర్వుల ప్రకారం పాఠశాలను ప్రస్తుతం ఉన్న విధంగానే ఎస్ఎంసి ,గ్రామ పెద్దల ,సూచనల ప్రకారం పాఠశాలను కొనసాగించవలసిన అవసరం ఉన్నదని నిబంధనలలో ఉందన్నారు. ప్రభుత్వం కూడా ఎస్ఎంసి సభ్యుల తీర్మానం ప్రకారం గానే పాఠశాలను కొనసాగించాలని కోరారు. ప్రస్తుతం లింగసముద్రం మండలంలో పనిచేస్తున్న మండల విద్యాశాఖ అధికారులు ఎస్ఎంసి, గ్రామ పెద్దల విద్యార్థుల తల్లిదండ్రుల అభిప్రాయాలను పరిగణలోనికి తీసుకోకుండా సవరణ ఉత్తర్వులకు విరుద్ధంగా ఆ మైనర్ మీడియా ఉర్దూ పాఠశాలను ప్రాథమికోన్నత పాఠశాలగా కొనసాగించకుండా ఈ పాఠశాలలోని 6,7,8 తరగతులన బి జెడ్ పి హెచ్ ఎస్ ని లోకి విలీనం చేయటం జరిగినది.పెద్ద పవని గ్రామంలో 400 ముస్లిం మైనార్టీ కుటుంబాలు నివసిస్తున్నారు. మండలంలోని ఒకే ఒక్క ప్రాథమికోన్నత ఉర్దూ పాఠశాల పెద్ద పవని నందు మాత్రమే కలదు ఈ పాఠశాలలోని 6,7,8 తరగతులను విలీనం చేయడం వలన విద్యార్థులు మాతృభాష బోధనకు ఆటంకం ఏర్పడి ముస్లిం బాలికలు డ్రాప్ అవుట్ అయ్యే అవకాశం ఎక్కువగా ఉన్నది అన్నారు. పై విషయంలో అధికారులు తీసుకున్న నిర్ణయాన్ని పునరాలోచించి ప్రస్తుతం ఉన్న విధంగానే ప్రాథమికోన్నత పాఠశాలను కొనసాగించవలసిన అవసరం ఉన్నదని పెద్ద పవని గ్రామ ఎస్ఎంసి సభ్యులు, గ్రామ పెద్దలు నిరసన కార్యక్రమం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పెద్ద పావని గ్రామ మాజీ సర్పంచ్ సయ్యద్ నాయబ్ రసూల్, ఎస్ఎంసి చైర్మన్ ఉబేదుల్లా, కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చిన్న పంతులుకి ఘనంగా వీడ్కోలు



**లింగసముద్రం పెన్ పవర్, ఫిబ్రవరి 19**

మండలంలోని విఆర్ కోట గ్రామానికి చెందిన సినీ నటుడు, కళాకారుడు చిమ్మిరి మాలకొండయ్య చౌదరి (చిన్న పంతులు)కి ఘనంగా వీడ్కోలు పలికారు. మలినేని విద్యాసంస్థల చైర్మన్, సినీ యాక్టర్ మలినేని లక్ష్మయ్య, వీడే మన వారసుడు సినిమా హీరో, నిర్మాత, దర్శకులు, రచయిత, ఉప్పు రమేష్ చిన్న పంతులు పార్థివ దేహానికి నివాళులర్పించారు. చిన్న పంతులతో రమేష్ కు ఉన్న జ్ఞాపకాలను గుర్తుచేసుకొని కన్నీటి పర్యంతమయ్యారు. మాజీమంత్రి మానుగుంట మహిధర్ రెడ్డి చిన్న పంతులు కుటుంబ సభ్యులను ఫోన్లో పరామర్శించారు. చిన్న పంతులు పార్థివ దేహానికి బంధువులు,స్నేహితులు నివాళు లర్పించారు. ఆయనతో ఉన్న జ్ఞాపకాలను గుర్తు చేసుకుని కన్నీటి పర్యంతమయ్యారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# ఆలపాటిని అత్యధిక మెజార్టీతో గెలిపిద్దాం

## జిల్లా ఇన్చార్జి మంత్రి పార్థసారథి







**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఫిబ్రవరి 19**

బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ లో జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర సమాచార,పౌర సంబంధాల, గృహ నిర్మాణశాఖల మంత్రి కొలుసు పార్థసారథి , రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తో కలిసి బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టభద్రులతో సమావేశమైయ్యారు. ఈ సందర్భంగా రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాల్సిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాపట్ల ఎద్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు ,ఎద్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ మానం నాగేశ్వరరావు గారు, ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు రూపానందరెడ్డి , బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివసాంబిరెడ్డి ,బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు ,బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివ నారాయణ ,ఆప్ కో చైర్మన్ సజ్జా హేమలత ,తెలుగుదేశం పార్టీ నాయకులు చీరాల గోవర్ధన్ రెడ్డి ,బాపట్ల పట్టణ బిజెపి అధ్యక్షులు బాల నారాయణ , బాపట్ల మండలం బీజేపీ అధ్యక్షులు శ్రీరామయ్య మరియు బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ ఉపాధ్యాయులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ సెంటర్, పోస్ట్ ఆఫీస్ ను సందర్శించిన... ఎంపీడీఓ





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఫిబ్రవరి 19**

గ్రామ సచివాలయంలో ఉన్న ఆధార్ సెంటర్ ను బుధవారం ఎంపీడీఓ అద్దూరి శ్రీనివాసరావు సందర్శించి ఆధార్ సవరణ కోసం వస్తున్న వారికి త్వరగా సవరణ చేసి కొత్తవి అందే విధంగా చూడాలని ఆదేశించారు. బోలాయపాలెం పోస్ట్ ఆఫీస్ ను పరిశీలించారు. ఎంపీడీవో మాట్లాడుతూ భారత ప్రభుత్వం పోస్ట్ ఆఫీస్ ద్వారా సురక్షితమైన మరియు లాభదాయకమైన పొదుపు మరియు పెట్టుబడి ఎంపికలను అందిస్తుంది. స్కీమ్లు ప్రధానంగా సామాన్య ప్రజలకు, రైతులకు,ముసలివారికి, బాలికల విద్యకు మరియు దీర్ఘకాలిక ఆదాయాన్ని కల్పించడానికి రూపొందించబడ్డాయి. పోస్ట్ ఆఫీస్ రికరింగ్ డిపాజిట్ ద్వారా ఎటువంటి రిస్క్ లేకుండా సురక్షితమైన పొదుపు చేసుకోవచ్చు. సుకన్య సమృద్ధి అకౌంట్ ద్వారా బాలికల విద్య మరియు వివాహానికి పొదుపు చేసుకోవచ్చు. రిటర్నింగ్ డిపాజిట్, టైం డిపాజిట్స్, రూరల్ పోస్ట్ ఆఫీస్ ఇన్సూరెన్స్, ఇండియన్ పోస్టల్ పేమెంట్ బ్యాంక్ ద్వారా రైతు భరోసా, పిఎంకె ఇవన్నీ సవ్యంగా జరుగుతున్నాయా లేదా ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ ఓ పి ఆర్ డి ఐనంపూడి శ్రీనివాసరావు, సిబ్బంది ఉన్నారు .

# జ్ఞానజ్యోతి 120 రోజుల శిక్షణా కార్యక్రమము



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఫిబ్రవరి 19:**

మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలకు ఎంవీరాజుపాలెం హైస్కూల్ లో బుధవారం నిర్వహించిన జ్ఞానజ్యోతి 120 రోజుల శిక్షణా కార్యక్రమానికి ఎంపీడీవో అద్దూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ పూర్వ ప్రాథమిక విద్యలో అంగన్వాడీ టీచర్ల నైపుణ్యాలను మెరుగుపరచడానికి రూపొందించబడింది. ఈ కార్యక్రమం ద్వారా, అంగన్వాడీ టీచర్లు పిల్లల అభ్యసనాన్ని ఆటలు, పాటల ద్వారా ప్రోత్సహించడం, తల్లిదండ్రులు మరియు సమాజం భాగస్వామ్యాన్ని పెంపొందించడం వంటి అంశాల్లో శిక్షణ పొందుతున్నారు. మండల స్థాయిలో, ఈ శిక్షణా కార్యక్రమం ఆరు రోజులపాటు నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో, అంగన్వాడీ టీచర్లు పూర్వ ప్రాథమిక విద్యా విధానాలను సమగ్రమైన విధంగా నేర్చుకోవాలి అన్నారు . ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా, అంగన్వాడీ టీచర్లు తమ నైపుణ్యాలను మెరుగుపరచుకుని, పిల్లల అభ్యసనంలో కీలక పాత్ర పోషించగలుగుతారు. రాష్ట్రంలో అన్ని జిల్లాలో ఈ కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీఓ తెలియజేసారు . ఈ కార్యక్రమం జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యమ్ ఇ ఓ 1 మనోరంజని, యమ్ ఇ ఓ 2 విజయశ్రీ, ప్రధానోపాధ్యాయులు విజయ భాస్కర్ రెడ్డి , గుడారు అంకయ్య,బుర్ల రాజేష్,సూపర్వైజర్ ఎం. నాగమల్లేశ్వరి పాల్గొన్నారు.



### నత్తనడకగా సాగుతున్న భర్తీపూడి రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులు

# తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామస్తులు





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఫిబ్రవరి 19:**

నాయకులు, అధికారులు చొరవ తీసుకోని మా సమస్యను పరిష్కరించండి మహా ప్రభో అంటూ వేడుకుంటున్న గ్రామ ప్రజలు సంవత్సరం నుండి మూసివేసిన గేట్ ఇంతవరకు పూర్తి కానీ వైనం రెండు గ్రామాలకు ఒకే దారి కావడంతో వాహన రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు అర కిలోమీటర్ దూరంలో ఉన్న అప్పికట్ల సెంటర్ కి రావాలంటే 6 కిలోమీటర్లు తిరిగి రావాలి పిల్లలు,వృద్ధులు, గర్భిణీ స్త్రీలకు తీవ్ర ఇబ్బందులు భర్తీపూడి,గుడిపూడి రెండు గ్రామాలు కలిపి 2,700 మంది ప్రజలు పిల్లలను స్కూలుకి పంపాలంటే తల్లిదండ్రులు పనులు మానుకొని తీసుకువెళ్లి తీసుకురావాల్సిన పరిస్థితి రహదారిలో కనీసం లైట్లు కూడా లేకపోవడంతో పాములకు అడ్డాగా మారిన వైనం ప్రభుత్వ ఆసుపత్రి గేటుకు అవతల ఉండడంతో అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడు ఆసుపత్రికి వెళ్లడానికి ఇబ్బంది పడుతున్న గ్రామ ప్రజలు గతంలో ఒక వ్యక్తి హఠాత్తుగా అనారోగ్యానికి గురై హాస్పటల్ కి తీసుకెళ్లడానికి ఆలస్యం కావడంతో మరణించిన వైనం నాయకులు, అధికారులు చొరవ తీసుకోని మా ఊరి సమస్యను త్వరితగతిన పరిష్కరించి మేలు చేయాలనీ కోరుతున్న భర్తీపూడి, గుడిపూడి గ్రామ ప్రజలు.

# మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన మండల విద్యాశాఖ అధికారి





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఫిబ్రవరి 19:**

మెనూ ప్రకారంగా విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని వడ్డించాలని కర్లపాలెం మండల విద్యాశాఖ అధికారి టి యు మనోరంజని అన్నారు. బుధవారం స్థానిక కర్లపాలెం ప్రాథమిక పాఠశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డ్స్ ,రిజిస్టర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యా స్థాయి తెలుసుకొని, నాణ్యమైన పోషక విలువలతో కూడిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఆమె పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇనకొల్లు పోలీసు రావు. ఏం ఇందుమతి. డిఎల్ ప్రసన్న తదితరులు ఉన్నారు.

# పక్కా గృహాల నిర్మాణాలలో ప్రభుత్వం లక్ష్యాలను చేరుకోడానికి అధికారులు కృషి చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఫిబ్రవరి 19:**

గృహనిర్మాణాలపై సంబంధిత శాఖ అధికారులతో బుధవారం ఆయన స్థానిక కలెక్టరేట్ లో సమీక్ష నిర్వహించారు. పక్కా గృహాల నిర్మాణ లక్ష్యాలలో పెండింగ్ పనులు పూర్తి చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ చెప్పారు. మొదటి త్రైమాసంలో బాపట్ల జిల్లాకు 4,898 గృహాలు పూర్తి చేయాలని లక్ష్యం అన్నారు. ప్రస్తుతం 290 మాత్రమే పూర్తి చేయడంపై అసహనం వ్యక్తం చేశారు. మిగినవన్ని మార్చిలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గృహ నిర్మాణాలలో పని దినాలు కల్పించాలన్నారు. నిర్దేశించిన మాదిరిగా 90 పని దినాలు చూపి లబ్ధిదారులకు కూలి సొమ్ము చెల్లించాలన్నారు. అధికారులు నిర్లిప్తంగా వ్యవహరిస్తే సహించేది లేదన్నారు. ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాల మేరకు వ్యక్తిగత మరుగుదొడ్లు ప్రతి ఇంటికి ఉండాలన్నారు. నిర్మాణమైన గృహాలలో మరుగుదొడ్లు నిర్మించుకుంటే అలాంటి వారికీ త్వరగా బిల్లులు చెల్లించాలని ఆదేశించారు. ఆర్థికంగా వెనుకబడిన లబ్ధిదారులకు ఇల్లు నిర్మించి ఇవ్వడానికి స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకోవాలన్నారు. స్వచ్ఛంద సంస్థల ద్వారా ఇళ్ళు నిర్మించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. గృహ నిర్మాణాలు జరిగిన కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించడానికి ప్రణాళిక రూపొందించాలన్నారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలని సూచించారు. లబ్ధిదారులను చైతన్యపరిచడం, గృహాలు నిర్మించుకునేలా ఇంజినీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, ఈఇలు, డిఈలు, ఏఈ లు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేష్ మృతి పట్ల సంతాపం తెలియచేసిన బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఫిబ్రవరి 19**

దేశ సేవలో మరువలేని త్యాగంతో నేను సైతం అంటూ ముందుకెళ్లి అసువులు బాసిన పిట్టల వాని పాలెం గౌడ పాలెం కు చెందిన సైనికుడు పరిశా వెంకటేష్ అమరుడుగా నిలిచారని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. చిన్న వయసులోనే దేశ సేవలో అంకితమై పనిచేయటం గర్వ కారణమని తెలిపారు. రాజస్థాన్ లో బాధ్యతలు నిర్వర్తిస్తూ విధి నిర్వహణలో అనుకోని సంఘటనలో మృత్యువాత పడటం బాధ కలిగిస్తుందన్నారు. వెంకటేష్ సోదరుడు కూడా సైన్యంలో పనిచేస్తూ ఆ కుటుంబం సేవకు పునరంకితమై పనిచేస్తుందని తెలిపారు. మంచి భవిష్యత్తు ఉన్న వెంకటేష్ ను కోల్పోవడం విచారకరమన్నారు. వెంకటేష్ మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.ఆ కుటుంబానికి అన్ని విధాల ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు.



పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

## బ్యాంకు ఉద్యోగుల సమ్మె హెచ్చరిక



**చీరాల, పెన్ పవర్, ఫిబ్రవరి 19**

బ్యాంకింగ్ రంగంలో ఖాళీలను ప్రభుత్వం తక్షణమే భర్తీ చేసి బ్యాంక్ ఉద్యోగులపై పని భారం తగ్గించాలని యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్ల నాయకులు అన్నారు. బుదవారం చీరాల ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో యు ఎఫ్ బి యు ఆద్వర్యంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు..ఈ సందర్భంగా యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్ ల నాయకులు మాట్లాడుతూ బ్యాంకు ఉద్యోగుల పై పని భారం తగ్గించాలని వారానికి ఐదు రోజులు మాత్రమే పని పెట్టాలని అన్నారు. బ్యాంకింగ్ రంగంలో ఉన్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను తక్షణమే పరిమినెంట్ చెయ్యాలని ఖాళీగా వున్న పోస్టులను భర్తీ చేయాలన్నారు. దేశంలో నిరుద్యోగిత పెరిగిపోయిందని ప్రభుత్వం తక్షణమే బ్యాంకు ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ చెయ్యాలని అన్నారు. బ్యాంక్ ఉద్యోగులకు గ్రాట్యూటి 21 లక్షల నుంచి 25లక్షలకు పెంచాలని,ఉద్యోగులపై పని భారం తగ్గించాలని డిమాండ్ చేశారు.. యుఎఫ్ బి యు పిలుపు మేరకు ఫిబ్రవరి 21 సాయంత్రం చీరాల స్టేట్ బ్యాంక్ మెయిన్ బ్రాంచ్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహిస్తామని అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే మార్చ్ 24,25తేదీలలో దేశవ్యాప్తంగా బ్యాంకు ఉద్యోగుల సమ్మె నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో యు ఎఫ్ బి యు నాయకులు దాసు,శ్రీనివాసరావు, శ్రీధర్,వాసు, బ్రహ్మయ్య,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రకళ పార్క్ మరమత్తుల చేస్తున్నపరిశీలిస్తున్న మునిసిపల్ కమిషనర్

**మున్సిపల్ కమిషనర్ జి. రఘునాథరెడ్డి**

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఫిబ్రవరి 19:**

బాపట్ల పట్టణం రైల్వే స్టేషన్ దగ్గర చంద్రకళ పార్కును; రెండు రోజుల నుండి; పరిశుభ్రంగా పార్కును మరమ్మతులు చేయాలిని సూచించారు రు దృశ్యం. ఆహ్లాదకరంగా చుట్టుపక్కల నుంచి వచ్చే చిన్న పిల్లలు ప్రజలకు ఆహ్లాదక రమైన వాతావరణాన్ని కల్పించాలని, పార్క్ నిర్వహణ సక్రమంగా ఉండా లని, మరింత సుందరంగా తీర్చిదిద్దా లని అధికారులు, సిబ్బందికి నగరపా లక సంస్థ కమిషనర్ రఘునాధ రెడ్డి; సూచించారు. బుధవారం చంద్రకళ పార్క్ను ఆయన పరిశీలించారు. పబ్లిక్, ప్రైవేట్ పార్టనర్షిప్ ద్వారా నిర్వహిస్తున్న ఈ పార్క్లో సుందరీకరణ మెరుగ్గా ఉండాలని సూచించారు. ఫౌంటెయిన్ పనిచేయకపోవటాన్ని గమ నించి వెంటనే దాన్ని మరమ్మతులు చేయాలని ఆదేశించారు.; శని, ఆదివారాల్లో ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలని ఉంది; సూచించారు.





# పారిశుధ్య నిర్వహణలో శానిటరీ సెక్రటరీల

# పర్యవేక్షణ నిల్...




**కార్యాలయాలకే పరితమితం..**
**జావాబుదారీతనం కొరవడి..**
**శానిటరీ ఎన్విరాన్మెంట్ సెక్రటరీల నిర్లక్ష్యం.**



**పెన్ పవర్ చిలకలూరిపేట ఫిబ్రవరి 19:**

పారిశుధ్య నిర్వహణలో కీలకంగా ఉన్న శానిటరీ సెక్రటరీల పనితీరుపై ఇటు అధికారులు, అటు ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వం పలు విధులు కేటాయిస్తూ శానిటరీ సెక్రటరీల వ్యవస్థను ఏర్పాటు చేసింది. చిలకలూరిపేట పట్టణ పరిధిలో 28 సచివాలయాల పరిధిలో 28 మంది శానిటరీ సెక్రటరీలుగా విధులు నిర్వహిస్తున్నారు. అయితే వారు తాము ఎవరికీ జవాబుదారి కానట్టు వ్యవహరిస్తూ వారికి కేటాయించిన విధులను సైతం నిర్వహించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సచివాలయ శానిటరీ ఎన్విరాన్మెంట్ సెక్రటరీల నిర్లక్ష్యం కారణంగా పట్టణ పారిశుద్ధ్యం అధ్వాన్నంగా తయారౌతుంది.శానిటరీ సెక్రటరీలు కార్యాలయా లకే పరిమతమవడంతో పర్యవేక్షణ కొరవడింది.

**కార్యాలయాలకే పరితమితం...**

గత ప్రభుత్వ హయాంలో వార్డు సచివాలయ శానిటరీ ఎన్విరాన్మెంట్ సెక్రటరీలుగా విధుల్లో చేరారు. ఇలా విధుల్లో చేరిన మూడేళ్లు కేటాయించిన వార్డుల్లో శానిటరీ పనుల పర్యవేక్షణ విధులు నిర్వహించారు. శానిటరీ సెక్రటరీలు రోజూ ఉదయం 5 గంటలకు వెళ్ళి వర్కర్లకు యాప్లో హాజరు నమోదు చేసి రోడ్ల స్వీపింగ్, డ్రైన్క్లీనింగ్ పనులు అప్పగించి పర్యవేక్షించే వారు. ప్రతి గృహానికి మున్సిపల్ చెత్త వాహనం వెళ్ళి చెత్త సేకరణ చేస్తున్నదీ లేనిదీ పర్యవేక్షించేవారు. తడి,పొడి చెత్తపై అవగాహన చేపట్టేవారు. వ్యర్థాలను సెకండరీ ట్రాన్స్పోర్ట్ వెహికల్ ద్వారా సేకరించేలా చూడటం, ఓడబ్ల్యూ ఎంఎస్ డ్యాష్ బోర్డును సక్రమం గా పర్యవేక్షిస్తూ సేవలోని అంతరాలను పూర్తి చేయడం, హాని కలిగించే ప్రాంతాలను తనిఖీ చేయడం, జంతుకళేబరాలు, గుర్తు తెలియని వారి మృతదేహాలు గురించి ఫిర్యాదులు స్వీకరించటం సమస్యలు పరిష్కరించాలని విధుల వీరి చార్జ్ తెలుపుతోంది. సచివాలయానికి ఉదయం 10 గంటలకు వచ్చి సాయంత్రం 5 గంటల వరకు కార్యాలయంలో టెక్నికల్ సర్వీసులైన జనన, మరణ ధృవపత్రాల జారీ, ట్రేడ్లైసెన్సు, ఎన్ఓసీ సర్టిఫికెట్ మంజూరు విధులను మాత్రమే తాము నిర్వహిస్తామని కొంతమంది తెగేసి చెబుతున్నారు. పట్టణ పారిశుధ్య నిర్వహణ నిరంతర ప్రక్రియ. ప్రతి రోజూ పారిశుధ్య పనులు నిర్వహిస్తేనే ప్రజారోగ్యం మెరుగ్గా ఉంటుంది.ఈ దిశగానే పారిశుధ్య కార్మికులు విధులు నిర్వహిస్తుంటారు. అయితే శానిటరీ సెక్రటరీలు తాము సెలవు దినాల్లో, పండుగ రోజుల్లో పనిచేయమని గతంలోనే స్పష్టం చేశారు. దీంతో పారిశుధ్య పనుల పర్యవేక్షణ బాధ్యత, హాజరు నమోదు పనులకు పారిశుధ్య సెక్రటరీలు దూరంగా ఉంటున్నారు. ఇకనైన పారిశుధ్య సానిటరీ సెక్రటరీలపై ఉన్నత అధికారులు ప్రత్యేక దృష్టి సాధించి పారిశుధ్య నిర్వహణకు బాటలు వేయాలని ప్రజలు కోరతున్నారు.

# డ్రైనేజీల నిర్వహణ, చెత్త తొలగింపులో నిర్లక్ష్యాన్ని సహించను

**స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ - స్వచ్ఛ చిలకలూరిపేట లక్ష్య సాధనలో ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి - మాజీమంత్రి ప్రత్తిపాటి**

**పెన్ పవర్ చిలకలూరిపేట ఫిబ్రవరి 19:**

ప్రజారోగ్యంలో ప్రధాన భూమిక పోషించే పారిశుధ్య నిర్వహణ విషయంలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని, పట్టణంలోని ప్రధాన డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. బుధవారం ఆయన స్థానికంగా జరుగుతున్న డ్రైనేజీల శుభ్రత పనుల్ని పరిశీలించారు. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ - స్వచ్ఛ చిలకలూరిపేట నినాదం కార్యరూపం దాల్చడానికి మున్సిపల్ విభాగం నిరంతరం పనిచేయాలని మాజీమంత్రి ప్రత్తిపాటి సూచించారు. రాష్ట్రమంతా ప్రతినెలా మూడో శనివారం శుభ్రతపై దృష్టి పెడితే, మన నియోజకవర్గంలో మాత్రం ప్రతి రోజూ స్వచ్ఛత - శుభ్రత గురించి ఆలోచించాలన్నారు.

నియోజకవర్గ కేంద్రంతో పాటు, మండల కేంద్రాలు, గ్రామాల్లో నిర్దేశించిన సమయం ప్రకారమే పారిశుధ్య నిర్వహణ పనులు జరగాలన్నారు. రోడ్లపై ఎక్కడా చెత్త కనిపించడానికి వీల్లేదని, ప్రధాన రహదారులు... కూడళ్లలో చెత్తకుప్పలు కనిపిస్తే సహించేది లేదని ప్రత్తిపాటి మున్సిపల్ అధికారులను హెచ్చరించారు. డ్రైనేజీల్లోని పూడికతీత పనులు క్రమం తప్పకుండా జరగాలని, తీసిన పూడికను, , చెత్తను వెంటనే డంపింగ్ యార్డ్ కు తరలించాలని, తడి -పొడి చెత్త సేకరణ కూడా పక్కాగా జరగాలని ఆయన సూచించారు. డ్రైనేజీల్లో బురద తీసేసిన వెంటనే బ్లీచింగ్ పౌడర్ చల్లి దుర్గంధం లేకుండా చూడాలన్నారు. ప్రజలు కూడా ఇంట్లోని వ్యర్థాలను బయట పడవే శాము.. పని అయిపోయింది అని భావించకుండా మీ ఆరోగ్యాన్ని, చుట్టూ ఉండే సమాజహితాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రవర్తించాలని పుల్లారావు స్పష్టంచేశారు. తడి చెత్తను ఎరువుగా మార్చే, చెత్త నుండి సంపద సృష్టించే సరికొత్త విధానాల గురించి అందరూ తప్పక తెలుసుకోవాలన్నారు. ఇళ్ళల్లో పెంచుకునే మొక్కలకు ఆ ఎరువు బాగా పనిచేస్తుందన్నారు. మిగిలిన ఎరువును అమ్మడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని పుల్లారావు సూచించారు. ప్రజల భాగస్వామ్యం లేనిదే స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ లక్ష్యం నెరవేరదని పుల్లారావు అభిప్రాయపడ్డారు.

